దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 326 | ది. 12-3-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 326 | Date : 12-3-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |

## గవర్నర్‌గా శివ్ ప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం



### తెలుగులోనే ప్రమాణం..

**హైదరాబాద్, మార్చి 11 (వార్తాప్రభ) :** తెలంగాణ నూతన గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం చేశారు.. తెలుగులో ప్రమాణం చేయడం ఆసక్తిగా మారింది. లోక్‌భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్, మండలి ఛైర్మన్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు హాజరయ్యారు.

# వ్యవసాయానికి మరింత ప్రోత్సాహమిద్దాం

- ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేద్దాం
- ప్రజల ప్రాణాల పట్ల అలక్ష్యం వహించడం సరికాదు
- అధికారుల ఫీల్డ్ విజిట్లపై ప్రత్యేక పోర్టల్
- ప్రభుత్వం పని చేసేది పేదల కోసం... సంపన్నుల కోసం కాదు
- విద్యుత్ వినియోగదారులు... విద్యుత్ విక్రయదారులుగా మారేలా ప్రణాళిక
- ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేపట్టాలి... ప్రజల్లో అవగాహన పెంచాలి
- పంట కాల్వల పూడికతీత, చెరువుల లింకేజీకి 90 రోజుల యాక్షన్ ప్లాన్
- జల్ జీవన్ మిషన్ గడువు పెంచడం శుభ పరిణామం

## 6వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి,మార్చి 11 (వార్తాప్రభ) :** ఐటీ, క్వాంటం, ఏఐ వంటి రంగాల్లో కొత్త టెక్నాలజీలు, ల్యాబులు ఏర్పాటు చేస్తున్న తరహాలోనే.. వ్యవసాయానికి మరింత ఊతమిచ్చేలా అలాంటి వ్యవస్థలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ క్రమంలో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తరహాలోనే ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేద్దామని సీఎం ప్రకటించారు. రెండు రోజుల జిల్లా కలెక్టర్ల సమావేశం బుధవారం రాష్ట్ర సచివాలయంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగానికి ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజల్లో ప్రచారం కల్పించాలని.. అలాగే అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని యాక్షన్ ప్లాన్ రూపొందించారు. ఇదే సందర్భంగా ఇటీవల జరిగిన వివిధ ఘటనలపై సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. వేట్లపాలెం బాణాసంచా పేలుళ్లు, శ్రీకాకుళంలో డయేరియా, రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటనల్లో అధికార యంత్రాంగం అలక్ష్యంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం బిలియనీర్ల కోసం పని చేయడం లేదని.. పేదల కోసం పని చేస్తోందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 6వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ప్రతీ మూడు నెలలకూ పాలనా అంశాలపై సమీక్ష చేసుకుని ముందుకు వెళ్తున్నాం. ఉన్న పరిమిత వనరులతోనే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను బ్యాలెన్సు చేస్తున్నాం. గతంలో కార్యాలయాల్లో కూర్చుని ఫైల్స్ రాసే పరిస్థితి నుంచి వర్చువల్ పని విధానాన్ని తీసుకువచ్చాం. గడచిన 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకువచ్చాం. ప్రభుత్వం తెచ్చే విధానాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయి. వీటి అమలులో ఉదాసీనత వద్దు. 2047 స్వర్ణాంధ్ర విజన్ లో భాగంగా తెచ్చిన 10 సూత్రాలు అమలు చేస్తే సుపరిపాలన అందించేందుకు వీలవుతుంది. నిర్దేశిత లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా అమలు చేయాలి. సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలి. ఎక్కడా చిన్న పొరపాటు కూడా దొర్లకుండా పారదర్శకంగా అమలు చేయాలి. 13 తేదీన అన్నదాత సుఖీభవ మూడో విడత నిధులు విడుదల చేస్తున్నాం. కేంద్రం ఇచ్చే వాటితో పాటు రాష్ట్రం కూడా రైతుల ఖాతాల్లో మిగతా సొమ్ము జమ చేస్తుంది. రైతు సంఘాలు, సాగునీటి సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలు ఇలా వేర్వేరు ప్రతినిధులు రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని సమర్ధంగా తీసుకెళ్లాం. ప్రజల్లోకి వెళ్లి... ఈ పథకం గురించి చెప్పాలి.. డబ్బులు విడుదల చేస్తున్నామని వివరించాలి. ఖరీఫ్ సాగు కోసం మే 15 తేదీన నీటిని విడుదల చేస్తున్నాం. సీజన్లో ముందుగానే నీరు ఇస్తాం. మే 15 నుంచే సాగుకు సిద్ధం అవుదాం. ఏఐ అగ్రానమిస్ట్ సేవలు కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతీ వ్యవసాయ దారుడికి ఏఐ అగ్రానమిస్ట్ సేవలు అందేలా చర్యలు చేపట్టాలి"అని ముఖ్యమంత్రి సూచించారు.

**భూ వివాదాలు లేకుంటే 70 శాతం సమస్యలు తీరినట్టే...** "ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తాం. జూన్ నెలలో మరికొన్ని ఇళ్లను లబ్దిదారులకు ఇస్తాం. ఇల్లు, ఇంటి జాగా కూడా మూడేళ్లలో ఇవ్వాల్సి ఉంది. ఇంద్ర ధనస్సు పేరిట దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు మరికొన్ని కార్యక్రమాలు అమలు చేయబోతున్నాం. గత పాలనలో ట్రూ అప్ పేరిట విద్యుత్ చార్జీల భారం వేశారు. తొలిసారి ట్రూ డౌన్ చేశాం. రూ.4,600 కోట్ల భారాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తోంది. ఈ ఏడాది 39 పైసల మేర విద్యుత్ కొనుగోలు ధర తగ్గిస్తాం. కుసుమ్ కింద 3 లక్షల పంప్ సెట్లు ఇస్తున్నాం. సబ్ స్టేషన్ యూనిట్ గా మైక్రో గ్రిడ్ ఏర్పాటుతో పాటు ప్రోజ్యూమర్ కాన్సెప్టును సమర్ధంగా అమలు చేయాలి. విద్యుత్ ఉత్పాదన ఓ సంపాదనా మార్గంగా మారాలి. విద్యుత్ వినియోగదారులు.. విక్రయదారులుగా మార్చేలా రూపొందించిన ప్రణాళికను సక్సెస్ చేయాలి. వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ కింద 1.12 లక్షల మంది మహిళా మైక్రో ఎంట్రప్రెన్యూర్లను తయారు చేశాం. వచ్చే ఏడాదికి 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దేలా లక్ష్యంగా పెట్టుకున్నాం. 2047 నాటికి ప్రతీ వెయ్యి మందికి ఒక స్టార్టప్ ఏర్పాటు చేసుకునేలా లక్ష్యంగా పెట్టుకుందాం. సమర్ధ నీటి నిర్వహణ చాలా కీలకమైన అంశం. నీటి భద్రత కోసం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయి. గడచిన రెండు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 1.82 మీటర్ల మేర భూగర్భజలాలు పెరిగాయి. మార్చి 1 నాటికి 8.10 మీటర్లలో భూగర్భ జలాలు ఉన్నాయి. ఏప్రిల్ 1 నుంచి జూన్ నెలాఖరు వరకూ 90 రోజుల పాటు నీటి సంరక్షణా చర్యలు చేపట్టాలి. నో సబ్ మెర్జెన్స్ విధానంలో కాలువల పూడికలు, చెరువుల లింకేజి లాంటి కార్యాచరణ చేపట్టాలి. ప్రస్తుతం రాష్ట్రంలో 614 టీఎంసీల నీళ్లు రిజర్వాయర్లలో ఉన్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరంలో సాగు సీజన్ ను ముందుకు తీసుకు వచ్చేలా ప్రణాళిక చేస్తున్నాం. భూగర్భ జలాలు పెరిగితే ప్రభుత్వం ఇస్తున్న రూ. 14 వేల కోట్ల విద్యుత్ సబ్సిడీలు భారం తగ్గుతుంది. వెలిగొండను జూలై నాటికి పూర్తి చేసి నీటిని ఇస్తాం. 30 ఏళ్ల క్రితం నేనే శంకుస్థాపన చేశాను. పోలవరం ప్రాజెక్టును 2027లో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ఉత్తరాంధ్ర, రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాం. 2027 మార్చి నాటికి భూవివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తాం. ఎక్కడా భూ వివాదాలు ఉండకూడదన్న లక్ష్యంతో పనిచేయాలి. పిటిషన్ కల్చర్ ను తగ్గించేలా చర్యలు చేపట్టాలి. వాస్తవాలన్నీ పోర్టల్లో పెడితే వివాదాలు తగ్గుతాయి. పీజీఆర్ఎస్ ద్వారా ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కారం కావాలి. అకౌంటబిలిటీ ఫిక్స్ చేయాలి. భూ వివాదాలు లేకపోతే 70 శాతం సమస్యలు తగ్గుతాయి."అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## కలిసి పనిచేద్దాం.. కలిసి సాదిద్దాం

- క్వాంటం వ్యాలీ ప్రపంచానికి ఆదర్శంగా నిలవబోతోంది
- 2.4 ట్రిలియన్ ఎకానమీ దిశగా ఏపీ ఎదగబోతోంది
- రూ.55 లక్షల తలసరి ఆదాయ సాధన దిశగా ప్రయత్నాలు
- ప్రభుత్వ ఆశయాలు సాధనకు అధికారులు కృషి చేయాలి
- వాట్సాప్‌గవర్నెన్స్ వినియోగం పెరిగేలా చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్



**అమరావతి,మార్చి 11 (వార్తాప్రభ) :** ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలను ప్రతిఫలించేవిదంగా అధికారులు అంతా కలిసి పనిచేసి, కలిసి సాధించేలా వ్యవహరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ జిల్లా కలెక్టర్లు, అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన ప్రారంభోపన్యాసం చేస్తూ ప్రభుత్వ ఆశయాలు, లక్ష్యాలను జిల్లా కలెక్టర్లకు వివరించారు. ప్రభుత్వ విధానాలను మరింత మెరుగైన రీతిలో అమలు చేసేందుకు అధికారుల పనితీరు మదింపు వేసేందుకు ఈ సమావేశం దోహదపడుతుందన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా రూ.55 లక్షల తలసరి ఆదాయం సాధించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని దీనికి అధికార యంత్రంగం చిత్తశుద్ధితో పని చేయాల్సిన అవసరముందని చెప్పారు. 2.4 ట్రిలియన్ ఎకానమీ దిశగా రాష్ట్రం పయనిస్తోందన్నారు. ప్రభుత్వ సేవల కోసం పౌరులెవ్వరూ కూడా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వారి మొబైల్ ఫోను ద్వారానే ప్రభుత్వ సేవలన్నీ పొందేలా ముఖ్యమంత్రి ఒక సదాశయంతో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌ను తీసుకొచ్చారన్నారు. దీన్ని ప్రజలంతా సమర్థవంతంగా ఉపయోగించుకునేలా, మనమిత్ర ఎక్కువగా వినియోగించుకునేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు రావడానికి అవసరమైన సంస్కరణలు, చర్యలు, విధానాలను సమగ్రంగా అవలంభించాలన్నారు. ప్రభుత్వం రూపొందించిన విధానాలను సమర్థంగా అమలు చేయడం ద్వారానే ప్రజలకు ప్రయోజనాలు అందుతాయన్నారు. క్వాంటం వ్యాలీ ఏర్పాటుతో కంప్యూటింగ్ రంగంలో అమరావతి దేశంలోనే అగ్రస్థానంలోనే నిలుస్తోందని చెప్పారు. క్వాంటం వ్యాలీ దేశానికి, ప్రపంచానికి ఒక ఆదర్శంగా నిలుస్తుందని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో రూపొందించిన విధనాలు, లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేసేలా ఈ కలెక్టర్ల సదస్సు ఉపకరిస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనల్ని, నిర్దేశించిన లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేద్దామని తెలిపారు. పీపీపీ విధానంలో కూడా వివిధ ప్రాజెక్టులను అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిచేలా పనిచేద్దామన్నారు. ప్రైవేటు రంగాన్ని అనుమాన కోణంలో చూడవద్దని కోరుతున్నా, వారిని కూడా పాలనలో భాగస్వామ్యం చేసి, సత్ఫలితాలు సాధించే దిశగా పనిచేయాలని ఆయన సూచించారు.

### దస్తావేజు పోయినది

ఎన్‌టీఆర్ జిల్లా, విజయవాడ వన్‌టౌన్, కొత్తపేట, లత టవర్స్, ఫ్లాటు నెం.105 కాపురస్తురాలు వెనిగళ్ళ హరికిషన్ గారి భార్య వెనిగళ్ళ నాగమల్లేశ్వరి అను నేను నాకు సంక్రమించిన దస్తావేజులలోని లింకు దస్తావేజు అనగా మంగళగిరి సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో 1వ పుస్తకం, నెం.3521/2005రుగా గల ఒరిజినల్ విక్రయ దస్తావేజు మరికొన్ని కాగితములు కలిగిన కవర్ ఇంటి సామానులతో కలిపి కొత్తపేటకు ఇల్లు మారే సందర్భంలో కొత్తపేట పరిసర ప్రాంతంలో ది.15-02-2026వ తేదీన జారిపడిపోయినది. వెంటనే చుట్టుప్రక్కల ఎక్కడ వెదకినను ఒరిజినల్ ఇంటి కాగితములు వెతకగా ఎక్కడా కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజులు కనపడిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగపరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజులను ఎవరికినీ తాకట్టు పెట్టుట గానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.6301463639

## వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ సంక్షోభం... కేంద్రం కీలక ప్రకటన

- వంట గ్యాస్‌పై ప్రజల్లో ఆందోళన అవసరం లేదన్న కేంద్రం
- ఎల్పీజీ ఉత్పత్తిని 25 శాతం పెంచాలని చమురు కంపెనీలను ఆదేశం
- ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా చమురు దిగుమతి అవుతోందన్న కేంద్రం



**న్యూఢిల్లీ,మార్చి 11 (వార్తాప్రభ) :** పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో దేశవ్యాప్తంగా వంట గ్యాస్‌పై ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. బుకింగ్ చేసిన రెండున్నర రోజుల్లో వంట గ్యాస్ సిలిండర్ డెలివరీ అవుతుందని తెలిపింది. ఎల్పీజీ ఉత్పత్తిని 25 శాతం పెంచాలని చమురు కంపెనీలను ఇప్పటికే ఆదేశించినట్లు వెల్లడించింది. పెట్రోల్, డీజిల్, ముడి చమురు, వంట గ్యాస్ సరఫరా విషయంలో ఆందోళన అవసరం లేదని తెలిపింది. కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. దేశవ్యాప్తంగా ఇంధన సరఫరా సజావుగా సాగేలా చూడాలని సూచించింది. దేశీయ అవసరాలకు కావాల్సిన ముడి చమురులో 75 శాతానికి పైగా హోర్ముజ్ జలసంధికి సంబంధం లేని ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపింది. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీలు, చీఫ్ సెక్రటరీలను ఆదేశించింది. గ్లోబల్ షిప్పింగ్ మార్గాల్లో ఆటంకాలు ఉన్నప్పటికీ, భారత్‌కు ముడి చమురు దిగుమతులు నిరంతరాయంగా అందుతున్నాయని కేంద్ర పెట్రోలియం శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత్‌కు చమురు తీసుకువచ్చే అదనపు కార్గో షిప్‌లు కూడా వస్తున్నాయని వెల్లడించారు. పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతున్నప్పటికీ మన దేశంలో ఇంధన అవసరాలకు ఎలాంటి ఇబ్బంది లేదని, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

## పంచాయతీ అభివృద్ధికి పంచాయతీ ఈవో నిరంతరం కృషి



**చంద్రగిరి,మార్చి 11 (వార్తాప్రభ) :** చంద్రగిరి గ్రామపంచాయతీ అభివృద్ధికి రాత్రి పగలు తేడా లేకుండా పంచాయతీ ఈవో చంద్రశేఖర్ రెడ్డి కృషి చేస్తున్నారని చంద్రగిరి ప్రజలు హర్షత్వానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదివరలో ఈవో చంద్రశేఖర్ రెడ్డి పంచాయతీలోని ప్రతి ఇంటికి వెళ్లి పంచాయతీకి చెల్లించవలసిన పన్నులను మార్చి 5వ తేదీ లోపు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ప్రజలకు తెలియజేసిన విషయం పాఠకులకు తెలిసినదే. అయినప్పటికీ ఇంకను పన్నులను చెల్లించని షాపు యజమానులు, ఇంటి యజమానులు వద్దకు బుధవారం రాత్రి 9:00 వరకు ఈవో చంద్రశేఖర్ రెడ్డి నేరుగా వెళ్లి పన్నులు వసూలు చేస్తూ పంచాయతీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పంచాయతీ ఈవో ఇప్పటివరకు చంద్రగిరికి ఎవరు రాలేదని, ఇలాంటివారు ఇంకా 10 సంవత్సరాల పాటు ఇక్కడే ఉండాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

### దస్తావేజులు పోయాయి

కృష్ణా జిల్లా గూడూరు మండలం గంగ్రం గ్రామానికి చెందిన నేను అనగా ఈడే శ్రీనివాసరావు S/O అంజయ్య గత జనవరి నెలలో లేళ్ళగరువు పిఎసిఎస్ లో నావి మరియు నాభార్య ఈడే శివకుమారికి సంబందించిన పొలం కాగితాలు పై ఋణం తీసుకునేందుకు ఒరిజినల్ దస్తావేజులు జిరాక్స్ తీసే నిమిత్తం పెడనకు వెళ్ళినాను. జిరాక్స్ తీసుకొని తిరిగి వెళుతుండగా పెడనలోనే అవి ఎక్కడో జారి పడిపోయాయి. 1.డాక్యూమెంట్ నంబర్ 502/2003, సర్వే నంబర్ 130/4ఎ 0.29 సెంట్లు 2.డాక్యూమెంట్ నంబర్ 357/2006, సర్వే నంబర్ 129-18,0.40సెంట్లు. ఈ దస్తావేజులు ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించగలరు.

సెల్ : 9441504244

## రాయనపాడు రైల్వేస్టేషన్ కు మహర్దశ

అమృత్ పథకంలో భాగంగా సరికొత్త హంగులు

- 7లో

## ఎన్నిసార్లు చెప్పినా....ఏలూరు జీజీహెచ్ సిబ్బంది తీరు మారదా?

- పేషెంట్ల పట్ల ఇంత నిర్లక్ష్యం ఏంటి?
- ఏలూరులో శిశువు మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోండి...
- ఏలూరు ఆర్.ఎం.ఓ కు మంత్రి సారథి సీరియస్ వార్నింగ్....
- ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిపై మంత్రి పార్థసారథి సీరియస్....



**అమరావతి,మార్చి 11 (వార్తాప్రభ) :** ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యానికి శిశువు మృతిచెందిన ఘటనపై రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార మరియు పౌరసంబంధాలశాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి సీరియస్ అయ్యారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్ల పట్ల సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం బాగోలేదని అసహనం వ్యక్తం చేశారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో బిజీబిజీగా ఉన్న మంత్రికి ఏలూరు జీజీహెచ్ లో జరిగిన విషయం తెలిసిన వెంటనే ఘటనపై ఆరాతీశారు. గతంలో ఇలాంటి ఘటనలు జరిగిన సందర్భంలో జాగ్రత్తగా ఉండాలని, పేషెంట్లను జాగ్రత్తగా చూసుకోవాలని ఎన్నిసార్లు చెప్పినా ఏలూరు జీజీహెచ్ సిబ్బంది తీరులో ఏమాత్రం మార్పు రాకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని ఏలూరు జీజీహెచ్ ఆర్.ఎం.ఓ పై మండిపడ్డారు. తాజాగా నూజివీడు నియోజకవర్గం, ముసునూరు మండలం, గోపవరం గ్రామానికి చెందిన మహిళ నాగలక్ష్మి డెలివరీ నిమిత్తం ఏలూరు జీజీహెచ్ లో చేరారు. నాగలక్ష్మికి డెలివరీ చేయాల్సిన డాక్టర్ అథియా డెలివరీ డేట్ ఇంకా రాలేదనే కారణంతో డెలివరీ ఆలస్యం చేశారని, దీంతో శిశువు మృతిచెందిందని నాగలక్ష్మీ కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ ఘటనపై ఏలూరు జీజీహెచ్ ఆర్.ఎం.ఓ కు మంత్రి కొలుసు పార్థసారథి ఫోన్ చేసి ఘటనపై ఆరా తీశారు. శిశువు చనిపోయిన విషయాన్ని నాగలక్ష్మి కుటుంబ సభ్యులకు చెప్పకుండా దాచి, బాధ్యత లేకుండా వెళ్లిపోవడం ఏంటని నిలదీశారు..? గతంలోనూ నూజివీడు నియోజకవర్గానికి చెందిన వారి విషయంలోనూ ఏలూరు జీజీహెచ్ సిబ్బంది అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించారని మంత్రి మండిపడ్డారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేయాలని, తనకు నివేదిక ఇచ్చి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్.ఎం.ఓ ను మంత్రి పార్థసారథి ఆదేశించారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం అయితే ఎవర్నీ సహించేది లేదని తేల్చిచెప్పారు.

## నల్లగొండ జిల్లాలో సంచలనం.. ఎమ్మార్వోపై అరెస్ట్ వారెంట్ జారీ

**నల్లగొండ, మార్చి 11 (వార్తాప్రభ) :** అధికార గర్వంతో విచక్షణ కోల్పోయి, రాజ్యాంగబద్ధమైన కమిషన్ ఆదేశాలను బేఖాతరు చేసిన నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ తహసీల్దార్ అనిల్ పై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఓ భూ వివాదం కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గానూ ఆయనపై అరెస్ట్ వారెంట్ జారీ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలోని ఒక భూ వివాదంలో ఎమ్మార్వో అనిల్ అత్యుత్సాహం ప్రదర్శించారని.. బాధితుడి పట్ల పక్షపాతంగా, ఏకపక్షంగా వ్యవహరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎమ్మార్వో తీరుతో తీవ్ర అన్యాయానికి గురైన బాధితుడు, న్యాయం కోసం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు.

**కమిషన్ ఆదేశాలు బేఖాతరు..** అయితే, బాధితుడి ఫిర్యాదును స్వీకరించిన హెచ్ఆర్సీ , ఈ వివాదంపై సమగ్ర విచారణ జరిపి పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని గతంలోనే ఎమ్మార్వో అనిల్‌ను ఆదేశించింది. అయితే, కమిషన్ ఆదేశాలను ఏమాత్రం లెక్కచేయని ఎమ్మార్వో, గడువు ముగిసినా నివేదికను సమర్పించకుండా కాలయాపన చేశారు. ప్రభుత్వ అధికారి అయి ఉండి, ఒక బాధ్యతాయుతమైన కమిషన్ ఆదేశాలను బేఖాతరు చేయడంపై హెచ్ఆర్సీ తీవ్రంగా పరిగణించింది.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఆకస్మిక దాడి

● 4.6 క్వింటాల బియ్యం స్వాధీనం -- ఆటో డ్రైవర్‌అరెస్ట్



**తిరువూరు,మార్చి 11 (వార్తాప్రభ) :** రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు పిడిఎస్ డీటీ కొంగర శ్వేత ఆకస్మికంగా దాడి నిర్వహించారు. తిరువూరు రాజుపేట ప్రాంతం నుంచి రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ఆటోలో తరలిస్తున్న సుమారు 4.60 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు. అనంతరం ఆటోను పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఆటో డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 6—ఏ కేసు నమోదు చేసినట్లు పిడిఎస్ డీటీ కొంగర శ్వేత తెలిపారు.

# 104 వైద్య సేవల తనిఖీ నిర్వహించిన వైద్య అధికారులు

–జిల్లా వైద్యాధికారి ఎస్ హర్షవర్ధన్ రెడ్డి



**విసన్నపేట,మార్చి 11 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో 104 వైద్య సేవలను జిల్లా అధికారి ఎస్ హర్షవర్ధన్ రెడ్డి, తిరువూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఆపరేషన్స్ సందీప్ కుమార్ కుమారులు తనిఖీ నిర్వహించారు. తాత కుంట్ల పంచాయతీ పరిధిలో తిరువూరు నియోజకవర్గ జిల్లా అధికారి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ 104 చంద్రన్న ఆరోగ్య రథం సేవలు పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని మీడియా సమావేశంలో తెలిపారు. రాబోయే రోజులలో మెరుగైన వైద్య పరీక్షలు మరియు వాటర్ క్లోరిన్ టెస్ట్ ప్రతి గ్రామంలో కార్యక్రమంలు నిర్వహిస్తామన్నారు. ప్రతి గ్రామంలో నెలకు రెండుసార్లు 104 సంచార చికిత్స ప్రోగ్రాంలు ఉంటాయని తెలిపారు. అందరూ సద్వినియం చేసుకోవాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేవస్థానం నిర్మాణ నిమిత్తం విరాళం అందించిన అక్కినేని రాఘవేంద్రరావు దంపతులు



**హనుమాన్ జంక్షన్,మార్చి 11 (వార్తాప్రభ) :** బాపులపాడు లో నిర్మితమవుతున్న శ్రీహరిహర సుత అయ్యప్ప స్వామి దేవస్థానం నిర్మాణ నిమిత్తం బాపులపాడుకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు అక్కినేని రాఘవేంద్రరావు, విజయలక్ష్మి దంపతులు రూ.30 వేల రూపాయలు విరాళంగా అందించినారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ చైర్మన్ గూడపాటి రత్నశేఖర్, తుమ్మల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# చించినాడ బ్రిడ్జిపై రాత్రిపూట రాకపోకలు నిలిపివేత



**అమలాపురం,మార్చి 11 (వార్తాప్రభ) :** మల్కిపురం మండలం చించినాడ బ్రిడ్జి బేరింగ్ రీప్లేస్మెంట్ పనులకు గాను 14 రోజుల పాటు రాత్రి 12 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు బ్రిడ్జిపై వాహనాలు నిలుపుదల చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టరు టి. నిశాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దిగువ ప్రకటించిన తేదీలలో ఈ నిలుపుదల వర్తిస్తుందని తెలిపారు ఈనెల 12, 15, 18, 21, 24, 27, 30 తేదీల లోనూ ఏప్రిల్ మాసంలో 2, 5, 8, 11, 16, 21, 26 తేదీలలో కూడా రాత్రి 12 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు వాహనాలు రాకపోకలు నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. కావున ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి జాతీయ రహదారులు భవనాల శాఖ బ్రిడ్జి బేరింగులు రీప్లేస్మెంట్ పనులకు సహకరించాలని ఆమె ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఇంటి పన్ను వసూళ్ల పరిశీలన...



**గుడ్లవల్లేరు,మార్చి 11 (వార్తాప్రభ) :** గుడివాడ డి డి ఓ సునీతా శర్మ, ఎంపీడీవో ఎండి ఇమ్రాన్తో కలిసి మండలంలోని డికిపర్రు గ్రామాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న హౌస్ ట్యాక్స్ వసూళ్లను పరిశీలించి, పెండింగ్ బకాయిలను త్వరితగతిన వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శులు మరియు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి హౌస్ ట్యాక్స్ వసూళ్లు ముఖ్యమని అధికారులు పేర్కొన్నారు. అనంతరం వారు డోకిపర్రు జడ్‌పి హైస్కూల్‌ను సందర్శించి, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడారు. రాబోయే పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు సమయాన్ని సక్రమంగా వినియోగించుకుంటూ పాఠాలను పునర్విమర్శ చేయాలని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా.... ఈ నెల 12న కిడ్నీ హెల్త్ అవేర్నెస్ వాకథాన్

● మూత్రపిండాల ఆరోగ్య సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యం ● ఆరోగ్యకరమైన జీవన విధానాలతో కిడ్నీ వ్యాధుల బారినపడకుండా జాగ్రత్త వహించాలి ● ఏపీ నెఫ్రాలజిస్ట్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ నలమాటి అమ్మన్న ● వాకథాన్ పోస్టర్లను ఆవిష్కరించిన డాక్టర్ అమ్మన్న, మౌబానీ సర్కార్ తదితర ప్రముఖులు

**విజయవాడ,మార్చి 11 (వార్తాప్రభ) :** మూత్రపిండాల ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా నెఫ్రాలజిస్ట్స్ ఆఫ్ విజయవాడ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ గురువారం ఉదయం 6:15 గంటలకు కిడ్నీ హెల్త్ అవేర్నెస్ వాకథాన్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సూర్యారావుపేటలోని ఆంధ్రప్రదేశ్ నెఫ్రాలజిస్ట్స్ సొసైటీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ నలమాటి అమ్మన్న ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం జరుపుకునే వరల్డ్ కిడ్నీ డే ప్రధాన ఉద్దేశ్యం ప్రజల్లో మూత్రపిండాల ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించడం అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే అవేర్నెస్ వాకథాన్ ఎగ్జిక్యూటివ్ క్లబ్ సర్వీస్ రోడ్ వద్ద ప్రారంభమై సిద్ధార్థ మెడికల్ కాలేజ్ గ్రౌండ్స్ వరకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు జెండా ఊపి ప్రారంభిస్తారని చెప్పారు. ప్రస్తుతం జీవనశైలి మార్పులు, మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధుల కారణంగా కిడ్నీ వ్యాధులు పెరుగుతున్నాయని డాక్టర్ అమ్మన్న తెలిపారు. కిడ్నీ వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, సరైన ఆహారపు అలవాట్లు పాటించడం, తగినంత నీరు తాగడం, వ్యాయామం చేయడం వంటి ఆరోగ్యకరమైన జీవన విధానాలు కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడటంలో




కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అనంతరం, ప్రముఖ నటి, మోటివేషనల్ స్పీకర్ మౌబానీ సర్కార్ మాట్లాడుతూ, కిడ్నీ సంరక్షణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న ఈ మహత్తర కార్యకమంలో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు, ముఖ్యంగా మూత్రపిండలా వ్యాధుల చికిత్సా రంగంలో డాక్టర్ అమ్మన్న అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని మౌబానీ సర్కార్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిడ్నీ హెల్త్ అవేర్నెస్ వాకథాన్ పోస్టర్లను ఆవిష్కరించారు. డాక్టర్



ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ టి. సాయి సుధీర్, సిద్ధార్థ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. యేదుకొండలరావు, ప్రముఖ నటి, మోటివేషనల్ స్పీకర్ మౌబానీ సర్కార్, విజయ స్కూల్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ టి. అర్జునరావు, డాక్టర్ సాయికృష్ణ పాల్గొననున్నట్లు తెలిపారు. 'కిడ్నీ హెల్త్ ఫర్ ఆల్ – కెటింగ్ ఫర్ పీపుల్, ప్రొటెక్టింగ్ ది ప్లానెట్' అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ అవేర్నెస్ వాకథాన్‌లో వైద్యులు, మెడికల్, నర్సింగ్ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# హనుమాన్ జంక్షన్ నారాయణ ఈ టెక్నో పాఠశాల లో ఈ కిడ్స్



**హనుమాన్ జంక్షన్,మార్చి 11 (వార్తాప్రభ) :** స్థానిక నారాయణ ఈ టెక్నో పాఠశాల నందు ఈ కిడ్స్ స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నారాయణ



విద్య సంస్థల ఏజీఎం దాసరి సత్తిరెడ్డి మరియు విశిష్ట అతిథి ఈ కిడ్స్ జోనల్ కోఆర్డినేటర్ కృష్ణ జిల్లా విభాగం -2 చలమలశెట్టి ప్రతిభ రిబ్బన్ కటింగ్ చేసి ఎస్.యల్.సి. ను ఘనంగా ప్రారంభించారు. ఈ

● చిన్నారి విద్యార్థులే ఉపాద్యాయులుగా ఎస్.యల్.సి"

కార్యక్రమంలో చిన్నారి విద్యార్థులే ఉపాద్యాయులుగా వారి తరగతులకు అనుగుణంగా వారు రెండవ సెమిస్టర్ లో నేర్చుకున్న పాఠ్యాంశాలను వారి తల్లిదండ్రుల సమక్షంలో చక్కగా టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ సహాయం తో వివరించారు. ఈ కార్యక్రమాన్ని వర్చ్యువల్ గా ఆంధ్రప్రదేశ్ ఈ కిడ్స్ సౌత్ కోస్టల్ ఆర్.అండ్.డి విభాగాదిపతి మారియా పాట్రిక్ విద్యార్థులు వారి తల్లిదండ్రులతో సంభాషించి వారిని అభినందించారు. ఈ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ను రూపకల్పన చేసిన నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ రమా నారాయణ కి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ జి.ప్రవీణ్ కుమార్, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్.రాజేశ్వరి, ఉపాధ్యాయులు ఏ.లక్ష్మి సాహిత్య, కె.దీప్తి, జి.హరిప్రియ హిమ బిందు, పి.త్రివేణి భారతి, సిహెచ్.మల్లిక, కె.పావని, ఫిసికల్ ఎడ్యుకేషన్ ట్రైనర్ కె.వెంకట్ రెడ్డి అడ్మిస్ట్రేటివ్ ఆఫీసర్ వై.రేవంత్ కుమార్, జి.అనురాధ, ఆర్.ప్రవల్లిక, కె.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పూర్తి స్థాయిలో పునరుద్ధరణ చేయాలని బైక్ ర్యాలీ

**హనుమాన్ జంక్షన్,మార్చి 11 (వార్తాప్రభ) :** భవన నిర్మాణ కార్మిక సంఘం సంక్షేమ బోర్డు ను పూర్తి స్థాయిలో పునరుద్దరణ చేయాలని కోరుతూ గన్నవరం నియోజకవర్గంలోని బాపులపాడు మండలంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. బాపులపాడు మండలంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం వద్ద ప్రారంభం అయిన ఈ ర్యాలీ పలు గ్రామాల్లో పర్యటించింది. ఉంగుటూరు మండలంలోని తేలప్రోలు, పొట్టిపాడు, ఆత్కూరు, ఆవుటపల్లి గ్రామాల గుండా వెళ్లి తరిగొప్పుల మీదుగా మానికొండ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా కార్మికులు పెద్దఎత్తున పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజనాల సురేష్ మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పూర్తిస్థాయిలో పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో సంబంధం లేకుండా ఈ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు. అలాగే, 2019 నుండి పెండింగ్ లో ఉన్న (మంజూరైన) క్లైయిమ్ లకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ ర్యాలీ ద్వారా ప్రతి గ్రామంలోని కార్మికులకు తమ సమస్య లను వివరించామని అన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏప్రిల్ 6న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కృష్ణాజిల్లా



బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ తరఫున ఈ ధర్నాకు భవన నిర్మాణ కార్మికులందరూ భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కృష్ణాజిల్లా క్లస్టర్ కార్యదర్శి బేతా శ్రీనివాసరావు, బాపులపాడు మండల కమిటీ సభ్యులు రాజులపాటి కొండలరావు, హనుమాన్ జంక్షన్ టౌన్ కమిటీ అధ్యక్షుడు వడ్డీ గిరిధర్, సీతారామయ్య, బేతాళ ప్రసాద్, సలారి నరసయ్య, ఉంగుటూరు మండల కార్యదర్శి వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అజ్మీరా వెంకటేశ్వరరావు తదితరులు కార్మికులకు మద్దతు తెలియజేశారు.

# చమురు ఉత్పత్తులు లీక్ అయినప్పుడు అప్రమత్తంగా ఉండాలి

– హెచ్.పి.సి.ఎల్ డి.జి.ఎం టి.వెంకటేశ్వరన్

● హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, గెయిల్ (ఇండియా) లిమిటెడ్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జాయింట్ ఆఫ్ సైట్ మాక్ డ్రిల్ల్






**జి.కొండూరు,మార్చి 11 (వార్తాప్రభ) :** అత్యధికంగా మండే స్వభావం గల చమురు ఉత్పత్తులు లీక్ అయినప్పుడు అప్రమత్తంగా ఉండాలని హెచ్.పి.సి.ఎల్ డి.జి.ఎం టి.వెంకటేశ్వరన్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా, జి కొండూరు మండలం, జి.కొండూరు గ్రామ శివారు విశాలమైన మైదానంలో జి.కొండూరు మండల పరిధిలోని హెచ్.పి.సి.ఎల్ వారి విశాఖ – విజయవాడ – సికింద్రాబాద్ – ధర్మపురి పైపులైను, గెయిల్ విశాఖ – సికింద్రాబాద్ పైపులైను మరియు ఐ.ఓ.సి.ఎల్ పారాదీప్– హైదరాబాద్ పైపులైను వద్ద సంయుక్తంగా ఎమర్జెన్సీ డిసాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ ని అనుసరించి ఆఫ్ సైట్ మాక్ డ్రిల్ల్ ని విజయవంతంగా నిర్వహించారు. అత్యధికంగా మండే స్వభావం గల చమురు ఉత్పత్తులు లీక్ అయినప్పుడు తీసుకోవలసిన చర్యలు, ఒకవేళ అగ్నిప్రమాదం సంభవిస్తే అనుసరించాల్సిన పద్ధతుల గురించి ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. అత్యవసర బృందాలు వెంటనే అనేక కీలకమైన ప్రోటోకాల్‌లను ప్రారంభించా యి. ఉత్పత్తి ని నిలిపివేయడం మరియు ట్యాంక్ కంటెంట్‌లను ప్రత్యామ్నాయ నిల్వకు బదిలీ చేయడం, కొనసాగుతున్న అన్ని శుద్ధి కర్మాగార పనులను నిలిపివేయడం, ప్రాంతాన్ని తరలించడం మరియు వ్యూహాత్మక బారికేడింగ్, చివరగా బృందం వాటర్ స్ప్రే సిస్టమ్‌ల ద్వారా ట్యాంక్ షెల్‌ను చల్లబరచడం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో టి.వెంకటేశ్వరన్ మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన సందర్భములో ప్రజలను, రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేయడం గురించి వివరించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ మాక్ డ్రిల్ల్ లో గెయిల్ డి.జి.ఎం. జి.డి.వాసు, ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ టి.రాజు ,స్థానిక ఎస్.ఐ కె.సతీష్ కుమార్ , ఎన్. డి.ఆర్.ఎఫ్. ఇన్స్పెక్టర్ ప్రదీప్, జి.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి ప్రసన్న రాణి, మైలవరం ఫైర్ ఆఫీసర్ గౌతమ్, ఐ.ఓ.సి.ఎల్ సీనియర్ మేనేజర్ శ్యామ్ సుందర్, వీఆర్వో సింహాద్రి, పైపులైను సిబ్బంది, రాష్ట్ర బాంబు స్క్వాడ్ టీం, ఇతర మ్యూచువల్ ఎయిడ్ మెంబర్స్, గ్రామస్థులు మరియు ఇతర స్థానిక రెవిన్యూ, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పగలనక రాత్రనక ఎండనక నిరంతర పన్నులు వసూళ్లు



**విస్సన్నపేట,మార్చి 11 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ఇంటి పన్నులు నీటి కుళాయిల ట్యాక్స్ ల వసూళ్లకు రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు పగలు రాత్రి మండుటెండలను సైతం లెక్కచేయకుండా కంటిమీద కునుకు లేకుండా వసూళ్లకు తిరగటం సర్వత్ర ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. గతంలో గెజిటెడ్ అధికారులు ఎమ్మార్వో ఎంపీడీవో తదితర అధికారులు ఎమ్మెల్యే ఎంపీ మంత్రులు ముఖ్యమంత్రి లేదా సంబంధిత శాఖ అధికారులు వచ్చిన సమయంలో తమ కార్యాలయాల నుండి ప్రజల వద్దకు పాలన అన్న చందంగా బయటకు వచ్చేవాళ్ళు, అలాంటిది ఇంటి పన్నుల వసూళ్లలో మేము సైతం అంటూ రాత్రులు లేట్ అవర్స్ లలో కూడా మండలంలో ఉన్న మారుమూల గ్రామాలలో సైతం వెళ్ళటం కనబడుతోంది. అంతేకాకుండా పన్నులు కట్టకపోతే నీటి కుళాయిల కనెక్షన్ల సైతం డమ్మీ చేస్తామని హెచ్చరికలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

# గెలుపే లక్ష్యంగా ముందుకు వెళదాం

## మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు



**విస్సన్నపేట,మార్చి 11 (వార్తాప్రభ) :** స్థానిక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు తో భారీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు మాట్లాడుతూ రాబోయే గ్రామపంచాయతీ,మండల ప్రజా పరిషత్, జడ్పిటిసి ఎన్నికల దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో సమస్యలు పరిష్కరించుకుంటూ గ్రామపంచాయతీలను జడ్పిటిసి మండల అధ్యక్ష పీఠాన్ని గెలుచుకుందామని ఐక్యతతో పనిచేసి భారీ విజయాలను సాధిద్దాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు (బద్దే ), పలు గ్రామాల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, సహకార సంఘం నీటి సంఘ పలు నామినేటెడ్ పోస్టులలో ఉన్న నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు. గ్రామాల వారీగా కొన్ని విషయాలపై ఈ సమావేశంలో చర్చించారు. గెలుపే లక్ష్యంగా అందర్నీ కలుపుకొని ముందుకు వెళదామన్నారు.

# విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేత



**కృత్తివెన్ను,మార్చి 11 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు బుధవారం పూర్వ ప్రధాన ఉపాధ్యాయురాలు తిరుమాని రమణి పదవతరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు నాలుగు పెన్నులు రెండు పెన్సిల్స్ షార్నర్ యరైజర్ స్కేల్ మొదలగు వాటిని కొప్పినీడి సూర్య ప్రకాష్ ద్వారా నాలుగు వేల రూపాయలు విలువచేసే విద్యా సామాగ్రిని విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు టి వి వి ప్రసాదు మరియు విద్యార్థులు వారికి ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ మోకా రామకృష్ణ మరియు ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.



హైదరాబాద్ బాద్షా, ట్విన్ సిటీస్ టైగర్ వల్లాల చిన్న శ్రీశైలం యాదవ్ కి మార్చి 15, అదివారం ఉదయం 10.30 గంటలకు విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి క్షేత్రయ్య కాలక్షేత్రంలో జరిగే నవీన్ యాదవ్ సన్మాన ఆహ్వానాన్ని అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ సంఘ నాయకులు బొడ్డు రమేష్ యాదవ్,అంగిరేకుల రామరాజు యాదవ్,డిల్లీ భూపతి యాదవ్ తదితరులు

–హైదరాబాద్,మార్చి 11 (వార్తాప్రభ) :



హైదరాబాద్ జూబ్లీహిల్స్ శాసనసభ్యులు వల్లాల నవీన్ కుమార్ యాదవ్ ని విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రంలో 15.03.2026 ఆదివారం ఉదయం, 10.30" ని" లకు జరిగే సన్మాన సభకు ఆహ్వానిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ సంఘ నాయకులు. - వార్తా ప్రభ, హైదరాబాద్

# వెంచర్లు లేఅవుట్లు వేసిన కొనుగోలు చేసిన నేరమే సెక్రటరీ

**పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం శిక్ష అర్హులు వెంచర్ల ముందు ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన పంచాయతీ అధికారులు**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చుంచుపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలో అక్రమంగా వెంచర్లు వేసి అమాయక ప్రజలను ఆకర్షించడానికి అన్ని అనుమతూలు ఉన్నాయంటూ ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్నారు..1/70 యాక్ట్ తుంగలో తొక్కుతూ అక్రమ వెంచర్లు , ప్లాట్ ఫర్ సేల్ అని బోర్డులతో మోసం చేస్తారు జాగ్రత్త అనే టైటిలతో ............ దినపత్రికలలో ప్రచూరించిన కథనానికి స్పందించిన మండల పంచాయతీ అధికారులు. చుంచుపల్లి తండా గ్రామ పంచాయితీ పరిధిలో మెడికల్ నర్సింగ్ కాలేజీ ముందు వేసిన వెంచర్లలో బుధవారం చుంచుపల్లి తండా పంచాయితీ సెక్రటరీ సత్యనారాయణ అక్రమ లేఅవుట్లు వెంచర్లు గ్రామపంచాయతీ అనుమతి లేకుండా వేసినవని వీటిని ఎవరైనా కొనుగోలు చేసిన విక్రయించిన ఎటువంటి నిర్మాణాలు చేపట్టిన పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం శిక్ష అర్హులు అవుతారని గ్రామ ప్రజలకు చుట్టుపక్కల ప్రజలందరికీ తెలియజేసే విధంగా వెంచర్ ముందు ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం జరిగింది. దయచేసి ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా మీ కష్టాన్ని వృధా చేసుకోవద్దని అనుమతులు లేని అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేయవద్దని మాయ మాటలు నమ్మి కొనుగోలు చేసినచో అనేక ఇబ్బందులు కలుగుతాయని అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసినట్టయితే వాటికి ఎటువంటి ఇంటి నెంబర్లు ఇవ్వడం కుదరదని హక్కు పత్రాలు ఉండవని ఇంటి నిర్మాణం చేయడానికి కూడా అర్హత ఉండదని కావున అక్రమ వెంచర్లలో ఎటువంటి ప్లాట్లు కొనుగోలు చేయవద్దని ఈ సందర్భంగా మండల పంచాయతీ అధికారులు తెలియజేసినారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రజలు మోసపోకుండా ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అక్రమ వెంచర్లు వేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వెంచర్లలో లోపల చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని గతంలో కూడా మెడికల్ కాలేజీ చుట్టుపక్కల ప్రభుత్వ స్థలం అన్యక్రాంతమైందని ఇప్పుడు వేసిన ఈ వెంచర్లలో కూడా ప్రభుత్వ స్థలం ఉందేమోనని సందేహం వెలుగొచ్చుతున్న ప్రజలు. ఏదిఏమైనాప్పటికీ పంచాయతీ అధికారులు ధైర్యంతో ప్రజలెవరు మోసపోకూడదని ఉద్దేశంతో ఫ్లెక్సీ ఏర్పాటు చేయడంతో ప్రజలకు మంచి జరిగే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.

## కాప్రా డివిజన్ గాంధీనగర్ లో ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ

# వైస్ చైర్మన్ విఠల్ నాయక్



**కాప్రా, మార్చి 11:(వార్తా ప్రభ)**మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ బుధ వారం రోజు కాప్రా డివిజన్లోని గాంధీనగర్ లో ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూర్ణ యాదవ్, కాప్రా డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి సత్యనారాయణ, టి శ్రీహరి, టిల్లు యాదవ్, రాకేష్ యాదవ్,నాగరాజు యాదవ్, సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్‌లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కరపత్రం ఆవిష్కరణ



**జవహర్ నగర్ మార్చి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గ్రామపంచాయతీ నుండి మున్సిపల్ అయింది తర్వాత మున్సిపల్ నుండి జిహెచ్ఎంసి అయింది అయినా మౌలిక వసతుల కల్పనలో ఇంకా వెనుకబడి ఉంది. జవహర్ నగర్ ఏర్పడి దశాబ్దాలు గడిచిన ఇంకా నోట్రి మీద ఆధారపడి ఉన్నది సంత ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ లేదు ఒకవేళ కట్టుకున్న ఇల్లుకు లోను సౌకర్యం గాని మన పేరు మీద ఉన్నట్టుగానే ఏ ఆధారం లేకుండా ఉంటున్నాము.యువకులు గంజాయి మత్తుమందులకు బానిసవుతూ తన కుటుంబాలను కష్టనష్టాలకు గురిచేస్తున్నారు. ముఖ్యంగా మూడు లక్షల జనాభా 90 కాలనీలు దాదాపుగా ఉన్నాయి కాలనీకి ఒకటి రెండు బెల్ట్ షాపులు అంటే వందలాదిగా బెల్ట్ షాపులు చలామణి అవుతున్నాయి దీనివల్ల 24 గంటలు మద్యం అందుబాటులో ఉండటం వల్ల తాగుబోతులుగా జనం మారిపోతున్నారు. డంపింగ్ యార్డ్ దుర్వాసన వల్ల డాక్టర్లకు సైతం అంతుచిక్కని రోగాలతో చాపకింది నీరు లాగా ప్రజల ఆయుష్షును అరిస్తుంది రామ్కీ డంపింగ్ యార్డ్ భూగర్భ జలాలు చుట్టుపక్కన ఉన్న చెరువులు మలిన మైపోయాయి ఏ కాలనీలో చెత్తకుండీ లేదు ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తున్నారు. చెత్త కుండీలు ఏర్పాటు లేక గల్లీలలో చెత్త కూరుకుపోయి దుర్వాసనతో విసిగిపోతున్నారు. అలాగే తడి చెత్త పొడి చెత్తగా వేరువేరుగా చేసే ప్రక్రియ జవహర్ నగర్ లో ఇంకా మొదలు పెట్ట లేదంటే ఒకసారి అందరం ఆలోచించాలి. పైన పేర్కొన్న అంశాల పైన క్రాంతి కళాబృందం నిర్వహించే బహిరంగ సభ ద్వారా ప్రభుత్వానికి అధికారులకు తెలియజేద్దాం.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, క్రాంతి కళాబృందం వ్యవస్థాపకులు వి వెంకటాచారి, ఎస్కే మీరా మస్తాన్ బి, షేక్షావలి, జంగిలి శ్రీనివాస్, పాక దేవేందర్, శనిగరం నరసింహులు, నిమ్మల నరసింహ, సురేష్,కోడూరి శ్రవణ్, ఆంజనేయులు, మాధవి,తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం పవిత్రమైనది. -ఎమ్మెల్యే అరికపుడి గాంధీ



**శేరిలింగంపల్లి,మార్చి 11 (వార్తాప్రభ):** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రిక్షాపుల్లర్స్ (ఆర్‌పి) కాలనీలో బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముస్లిం సోదర సోదరీమణులకు బట్టలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రమైనదని,ఉపవాసాలు మరియు ప్రార్థనల ద్వారా శాంతి, సామరస్యం,సౌభ్రాతృత్వం పెంపొందాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ముస్లిం కుటుంబాలు పండుగను ఆనందంగా జరుపుకునేలా బట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంజీవ్ రెడ్డి, నాయినేని చంద్రకాంత్ రావు, ఎండీ ఇబ్రహీం,దామోదర్ రెడ్డి, లింగయ్య,రాధాబాయి తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం!!

● ఘనంగా ఇందిరమ్మ ఇంటి భూమి పూజ ● అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు
● ఎమ్మెల్యే పాలనలో అభివృద్ధి పథంలో రామగుండం ● 34వ వార్డు కౌన్సిలర్ స్వప్నప్రియ



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 11 (వార్తాప్రభ ప్రతినిధి)**అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు అందించాలనే లక్ష్యంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేస్తున్న కృషి అభినందనీయమని 34వ వార్డు కౌన్సిలర్ స్వప్నప్రియ అన్నారు. ఈ మేరకు బుధవారం 34వ వార్డు పరిధిలోని లబ్ధిదారురాలు గంగిపల్లి కవిత - కుమార్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి స్థానిక కార్పొరేటర్ స్వప్న ప్రియ ఘనంగా భూమి పూజ నిర్వహించారు. శాస్త్రోక్తంగా కొబ్బరికాయ కొట్టి, ముగ్గు పోసి ఈ నిర్మాణ పనులను వారు అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.....అర్హులైన ప్రతి పేదవాడికి పక్కా గృహం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నేతృత్వంలో డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పునరుద్ఘాటించారు. సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సాయం పట్ల లబ్ధిదారులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకి, స్థానిక కౌన్సిలర్ కి కృతజ్ఞతలు తెలిపారు. పారదర్శకంగా ఇళ్ల కేటాయింపులు జరుగుతున్నాయని, గడువులోగా నిర్మాణాలు పూర్తి చేసుకుని లబ్ధిదారులు గృహప్రవేశం చేయాలని వారు ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి రూ. 3.36 కోట్లు కావాలి!!

● కలెక్టర్‌కు మేయర్ స్వామి విన్నపం ● వేసవి సవాళ్లను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్లాన్
● పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 11 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నగరంలో పారిశుద్ధ్యం, నీటి సరఫరా, వీధి దీపాల సమస్యలను పరిష్కరించేందుకు రూ. 3.36 కోట్ల నిధులను అత్యవసరంగా మంజూరు చేయాలని మేయర్ మహంకాళి స్వామి జిల్లా కలెక్టర్‌ను కోరారు. బుధవారం పెద్దపల్లిలో మునిసిపల్ ప్రజాప్రతినిధులకు నిర్వహించిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" ఓరియెంటేషన్ సమావేశంలో ఆయన ఈ విన్నపాన్ని అందించారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని నీటి కొరత రాకుండా బోర్ బావుల మరమ్మత్తులు, కొత్త పైప్‌లైన్ల ఏర్పాటుకు ఒక కోటి రూపాయలు, వీధి దీపాలు, హై మాస్ట్ లైట్ల ఏర్పాటుకు రూ. 1.36 కోట్లు, పారిశుద్ధ్య వాహనాల నిర్వహణకు మరో కోటి రూపాయలు అవసరమని ఆయన వివరించారు. నగర పాలక సంస్థలో నిధుల కొరత ఉన్నందున సి.ఎస్.ఆర్ లేదా డి.ఎం.ఎఫ్.టి నిధుల నుండి ఈ మొత్తాన్ని కేటాయించాలని కోరుతూ అంచనాలతో కూడిన ప్రతిపాదనలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, పలువురు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు. నగర ప్రజల మౌలిక వసతుల మెరుగుదలే ధ్యేయంగా ఈ నిధుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని మేయర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# గాయపడిన మున్సిపల్ పారిశుద్ధ కార్మికులను పరామర్శించిన - ఏనుగు సుదర్శన్ రెడ్డి

**- అంబేద్కర్ నగర్ ఘటనలో గాయపడిన రవి, ప్రదీప్‌ను ఆస్పత్రిలో పరామర్శించి డాక్టర్లతో మాట్లాడిన మేడ్చల్ బీజేపీ ఇంచార్జ్**



**జవహర్ నగర్, మార్చి 11:(వార్తా ప్రభ)**మేడ్చల్ నియోజకవర్గం జవహర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో మంగళవారం ఉదయం ఘటించిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డును శుభ్రం చేస్తుండగా వేగంగా దూసుకొచ్చిన కారు చెట్టును ఢీకొట్టి, పక్కన పనిచేస్తున్న కార్మికులపైకి పడింది. ఈ ప్రమాదంలో రవి మరియు ప్రదీప్ అనే ఇద్దరు కార్మికులు గాయపడ్డారు.స్థానికులు వెంటనే గాయపడిన వారిని రాఘవేంద్ర ఆస్పత్రికి తరలించి వైద్యులను సంప్రదించారు. వైద్యుల ప్రకారం, రవికి ప్రక్కటెముకలు విరిగినట్లు, ప్రదీప్‌కి తలకు తీవ్రమైన గాయాలు ఉన్నట్లు తెలుస్తున్నాయి. ప్రస్తుతం ఇద్దరూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ ఘటన విషయం తెలుసుకున్న మేడ్చల్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆస్పత్రికి వెళ్లి గాయపడిన కార్మికులను పరామర్శించారు. వారు వైద్యులతో మాట్లాడి గాయపడిన వారికి అందుతున్న చికిత్స వివరాలు తెలుసుకున్నారు. అలాగే, బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడి అవసరమైన అన్ని సహాయాలు అందించడానికి సిద్ధంగా ఉన్నారని హామీ ఇచ్చారు.ఏనుగు సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు పట్టణాన్ని శుభ్రంగా ఉంచేందుకు ఎంతో కష్టపడుతున్నారు. వారి సేవలు సమాజానికి ఎంతో విలువైనవి. ప్రభుత్వం వారు గాయపడినప్పుడు వెంటనే స్పందించకపోవడం విచారకరం. ప్రభుత్వం వెంటనే ఈ కార్మికులకు ఆరోగ్య భీమా, అవసరమైన అన్ని ఆదరణ చర్యలు తీసుకోవాలి.ఈ కార్యక్రమంలో తూర్పు శాఖ అధ్యక్షులు కమల్, మేడ్చల్ రూరల్ ఓబిసి మోర్చా అధ్యక్షులు మహేందర్ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర సీనియర్ నాయకులు సంతోష్ గుప్తా, జిల్లా నాయకులు కుర్ర పుణ్య రాజు, మాజి కార్పొరేటర్ పానుగంటి బాబు, జవహర్ నగర్ బిజే వై ఎమ్ మాజి అధ్యక్షులు రాము నాయక్, ప్రధాన కార్యదర్శులు వేపుల సన్నీ, ముచ్చర్ల యాదగిరి, బొమ్మ యాదగిరి, బీజేవైఎం నాయకులు రాకేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న డ్రైవర్ల పై చర్యలు



**జి కొండూరు :మార్చి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జాతీయ రహదారిపై నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రమాదకరంగా వాహనాలు నడుపుతున్న హెవీ లారీలపై మైలవరం సర్కిల్ పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు.జి. కొండూరు గ్రామంలోని వై జంక్షన్ వద్ద సిఐ కె. కిషోర్ బాబు స్థానిక ఎస్సై కె.సతీష్ కుమార్ తో కలిసి విజయవాడ వైపు ట్రాఫిక్‌కు వ్యతిరేక దిశలో అత్యంత ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న హెవీ ట్యాంకర్ లారీలను గుర్తించి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మైలవరం సీఐ కిషోర్ బాబు , జి.కొండూరు ఎస్సై సతీష్ కుమార్ ఆధ్వర్యంలో 2 హెవీ ట్యాంకర్ లారీలను స్వాధీనం చేసుకుని సంబంధిత డ్రైవర్లపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేశారు. రోడ్డు భద్రత నియమాలు కాపాడే క్రమంలో వన్‌వే ఉల్లంఘనలు, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని కిషోర్ బాబు హెచ్చరించారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## పేదల ఆకలి తీర్చే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్!!

● మహిళా సాధికారతకు బాటలు ● తక్కువ ధరకే నాణ్యమైన భోజనం ● ప్రభుత్వ ఆసుపత్రిలో సరికొత్త సేవలు ● మహిళా సంఘాలకు అండగా ప్రభుత్వం ● ఉపాధి దిశగా క్యాంటీన్ రూపంలో మరో ముందడుగు ● ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 11 (వార్తాప్రభ ప్రతినిధి)**మహిళా సంఘాలకు అండగా ప్రభుత్వం నిలుస్తున్నదని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు బుధవారం గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు, వారి సహాయకులకు తక్కువ ధరకే నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ......ఆసుపత్రికి వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు ఈ క్యాంటిన్ ఎంతో ఊరటనిస్తుందని, మహిళా సంఘాల ద్వారా దీనిని నిర్వహించడం వల్ల వారికి ఆర్థిక స్వావలంబన చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, స్వయం సహాయక సంఘాల ఉపాధిని మెరుగుపరిచేందుకు ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను ప్రోత్సహిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆసుపత్రికి వచ్చే వారికి ఇంటి భోజనం లాంటి రుచికరమైన ఆహారాన్ని అందించడమే ఈ క్యాంటిన్ ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే తెలియజేశారు.

## సఫాయి సిబ్బందికి చీరలు పంపిణీ



**హైదరాబాద్ :మార్చి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సబర్బన్ ట్రైన్ ట్రావెలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి రైల్వే స్టేషన్ లో పని చేస్తున్న సఫాయి సిబ్బందికి బుధవారం చీరలు పంచి పెట్టారు. బిందు ఎలక్ట్రికల్ , మాధురి యస్ అండ్ టీ, కాంచన కమర్షియల్, మౌనిక ఆర్ పీ యఫ్ విభగాల సిబ్బందిని జెడ్ ఆర్ యూ సీ సీ మెంబర్ నూర్ శాలువాతో సత్కరించారు. వారి సేవలను కొనియాడుతూ ముందు ముందు ఇలానే ప్రయాణికులకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏ వి స్వామి, భరద్వాజ్, స్టేషన్ మేనేజర్ శ్రీనివాస్ రావు, శంకర్ రావు ఆఫ్జలుద్దీన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడు బిఎస్ఎన్ కిరణ్ యాదవ్ బృందం అధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**శేరిలింగంపల్లి,మార్చి 11 (వార్తాప్రభ):**రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మియాపూర్ డివిజన్ పరిధిలోని ముక్తా మహబూబ్‌పేట్‌లో బీఆర్ఎస్ నాయకులు బీఎస్ఎన్ కిరణ్ యాదవ్, జహంగీర్,శివరాజ్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఇంచార్జ్,కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పురుషోత్తం యాదవ్, బొబ్బ నవతారెడ్డి, కలిదిండి రోజా, గోపరాజు శ్రీనివాసరావు, సుబ్బరాజు, శ్రీకాంత్, రాయల్ కార్తిక్, శ్రీధర్, అల్లాద్దీన్ పటేల్, సద్దాం, జనార్ధన్ గౌడ్, సంగారెడ్డి, రవీంద్ర యాదవ్, గణేష్ రెడ్డి, సంతోష్, సుధాకర్, చిన్న నర్సింగ్, సురేష్ గౌడ్, సంజీవ్ రెడ్డి, చందు వర్మ, చంద్ర,రాము,గౌస్,వడ్డె రాజు, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చైర్ పర్సన్ తీరును ఖండించిన బీజేపీ కౌన్సిలర్లు

**అదిలాబాద్ మార్చి 11 (వార్తాప్రభ).**మున్సిపల్ కౌన్సిలర్ సమావేశంలో బీజేపీ కౌన్సిలర్ పట్ల చైర్పర్సన్ వివరించిన తీరుపై మాజీ కౌన్సిలర్ జోగు రవి మండిపడ్డారు.బుధవారము ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పట్టణ సమస్యలపై చర్చించకుండా "అజెండా పాస్" అంటూ వెళ్లడం సరికాదన్నారు.చైర్ పర్సన్ భర్త బండారి సతీష్ ఎమ్మెల్యే పై చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.ఎమ్మెల్యే గురించి మాట్లాడే స్థాయి సతీష్ కు లేదని హితవు పలికారు.

# ఎడిటోరియల్

## యుద్ధం ఏదైనా విజేత మాత్రం రష్యా !

రష్యా అగ్ర రాజ్యంగా ఉంది. 1990 నాటి సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం అయినా సరే రష్యా ఈ రోజుకీ ప్రబల శక్తిగా ఉంది. అగ్ర రాజ్యం అమెరికాను ఢీ కొట్టే స్థాయిలోనే ఉంది. అలా తన ప్రాబల్యాన్ని రష్యా నిలుపుకుంటూ వస్తోంది. నాలుగేళ్ళుగా ఉక్రెయిన్ తో రష్యా జరుపుతున్న యుద్ధమే తీసుకుంటే యూరోపియన్ దేశాలు అన్నీ ఏకమైనా అగ్ర రాజ్యం కన్నెర్ర చేసినా వెనక్కి తగ్గింది లేదు, అయితే రష్యాని ఆ దేశాలన్నీ ఆంక్షలతో ఇరుకున పెట్టాయి. రష్యా ఇంధనం మీద కండిషన్లు పెట్టి ఆర్థికంగా దెబ్బ కొట్టాలని చూశాయి. దాంతో రష్యా పాక్షికంగా ఇబ్బందులు పడింది. కానీ ఇపుడు పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రష్యా జెండా మళ్లీ ఘనంగా ఎగురుతోంది. అవును నిజమే రష్యావే విజేత అని యూరోపియన్ దేశాలే ఒప్పుకుంటున్నాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తత పరిస్థితులు యుద్ధం నేపథ్యంలో యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు అంటోనియో కోస్టా తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటివరకూ జరిగిన యుద్ధంలో విజేత ఎవరైనా ఉంటే అది రష్యా మాత్రమే అని ఆయన అనడం విశేషం. ఈ యుద్ధం పుణ్యమాని ఒక్కసారిగా చమురు ధరలు పెరిగాయని అది రష్యాకే అనుకూలించే పరిణామంగా మారిందని ఆయన అన్నారు. ఆర్థికంగా బలోపేతం ఇంధన ధరలు పెరిగాయి. ఇంధన మార్కెట్ ఇపుడు సంక్షోభంలో ఉంది ఇవన్నీ రష్యా ఆర్థిక వనరులు పెంచుకోవడానికి విశేషంగా దోహదపడుతున్నాయని ఆయన ఈయూ రాయబారుల సమావేశంలో వ్యాఖ్యలు చేశారు. ఇపుడు ప్రపంచం దృష్టి అలాగే అనేక దేశాల ఫోకస్ అంతా పశ్చిమాసియా యుద్ధం మీదనే ఉందని దాంతో రష్యా మీద ఆటోమేటిక్ గా ఒత్తిడి తగ్గిపోయింది అని ఆయన అన్నారు. పశ్చిమ దేశాలు అన్నీ తమ ఆయుధాలను పశ్చిమాసియా యుద్ధం వైపుగా మళ్ళించాల్సి రావడంతో ఉక్రెయిన్ కి ఈ దేశాలు చేసే ఆయుధ సాయం కూడా తగ్గిపోతుంది అని ఆయన అన్నారు. ఈ విధంగా కూడా రష్యా లాభపడుతోంది అని ఆయన వ్యాఖ్యానించారు. ాశ్రీంశీ =ఝఃం – రాజ్యసభ సీటు దక్కింది.. కానీ నేత ఎక్కడ?.. సింఫ్వీ సైలెంట్ వెనక అసలు వ్యూహం ఏంటి? అమెరికా మీద విమర్శలు : మరో వైపు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియా కోస్టా అమెరికా మీద కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ చట్టాలని అన్నింటినీ అమెరికా కాలదన్నుతోందని విమర్శించారు. దాంతో ఈ విషయం మీద పశ్చిమాసియా దేశాలు అన్నీ ఒక్క త్రాటిపైన నిలిచి అంతర్జాతీయ చట్టాలని కాపాడాల్సిన అవసరం ఉందని ఆంటోనియో కోస్టా స్పష్టం చేశారు. కేవలం యుద్ధాల ద్వారా బాంబుల ద్వారా స్వేచ్చను అలాగే మానవ హక్కులను ఎవరూ సాధించలేరని ఆయన అమెరికా తీరు మీద తీవ్ర విమర్శలు చేశారు. అంతర్జాతీయ చట్టాలని పకడ్బందీగా అమలు చేయడం ద్వారానే ఇవన్నీ సాధ్యమని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత పరిస్థితులు తీవ్ర రూపం దాల్చడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## పాఠశాల్లో అనవసర రాజకీయలకు పాల్పడితే సహించేది లేదు-లంక లితీష్



మైలవరం మార్చి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి) :విద్యార్థులు భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన పాఠశాల్లో అనవసర రాజకీయలకు పాల్పడితే సహించేది లేదని తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు లంక లితీష్ హెచ్చరించారు.దేవుని చెరువులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం లితీష్ విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధన మాత్రమే చేయాలని ఇతరుల ట్రాప్ లో పడకూడదు అన్నారు .ప్రభుత్వం పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తుందినీ,మధ్యాహ్నం భోజనం నాణ్యతతో విద్యార్థులకు పెట్టాలని తెలియజేశారు.ఎలాంటి లోపాలు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. పాఠశాలల్లో వ్యక్తిగత దూషణలు విబేధాలు ఉండకూడదని, ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులు లేదా మా దృష్టికి తీసుకురాలన్నారు.దేవుని చెరువులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన సంఘటన పై స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు అధికారులకు జారీ చేసిన ఆదేశాల మేరకు 24 గంటలు గడవకముందే సమస్య పరిష్కారం అయ్యిందని లంక లితీష్ వెల్లడించారు.

## జీవన గీతం!!




గౌరవం ఇవ్వు... గౌరవంగా జీవించు!!
ప్రేమను పంచు... ప్రేమను పొందు!!
జీవితంలో పోరాడు... జీవితం కోసం కష్టపడు!!
నిర్లక్ష్యం వీడు... నిజాయితీగా ఉండు!!
మమకారం చూపు... మనుషులను గెలుచు!!
ద్వేషాన్ని మరువు... సంతోషాన్ని వెతుకు!!
ఓటమిని ఒప్పుకోకు... గెలుపుకై అడుగులేయి!!
బద్ధకాన్ని వదులు... లక్ష్యం వైపు పరుగు తీయి!!
కాలాన్ని వృధా చేయకు... కాలాన్ని గౌరవించు!!
కష్టాన్ని నమ్ముకో... ఫలితాన్ని అందుకో!!
స్వార్థాన్ని విడనాడు... సాయం చేసే చేయి చాచు!!
కోపాన్ని అదుపు చేయి... శాంతితో మనసు నింపు!!
నలుగురిలో నవ్వు... నలుగురికి తోడుగా ఉండు!!
నీతిని మరువకు... జాతికి వెలుగునివ్వు!!
కన్నీళ్లను తుడుచు... నవ్వులను పూయించు!!
నమ్మకాన్ని నిలబెట్టు... బాధ్యతను మోయడం నేర్చు!!
నిరంతరం శ్రమించు... నీ విలువను చాటించు!!
రేపటిని నిర్మించు... నేటిని సార్థకం చేయు!!
నిజాయితీతో బతుకు... చరిత్రలో నిలిచిపో!!
నీవే ఒక సైన్యం కావాలి... నీవే ఒక చరిత్ర అవ్వాలి!!

**గడ్డం సంతోష్ రాజ్**
గోదావరిఖని

# తల్లిదండ్రుల ప్రోత్సాహమే నా విజయ రహస్యం

**యూపీఎస్సీ సివిల్స్‌లో 520వ ర్యాంక్ సాధించిన మేదర హర్షిత**





**విజయవాడ పశ్చిమ, మార్చి 11, (వార్తా ప్రభ ప్రతినిధి:)** ఇటీవల ప్రకటించిన యూపీఎస్సీ సివిల్ సర్వీస్ పరీక్షల ఫలితాల్లో 520వ ర్యాంక్ సాధించిన మేదర హర్షితను బుధవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని చిట్టినగర్ కొత్తపేటలో ఉన్న ఆమె స్వగృహంలో పలువురు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు సత్కరించారు. ఈ సందర్భంగా హర్షిత మాట్లాడుతూ తన విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, సహకారమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. హర్షిత తండ్రి పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజల సమస్యలను సమీపంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్న విధానం చిన్ననాటి నుంచే తనపై ప్రభావం చూపిందన్నారు. ఎంతో మంది తమ కష్టాలు చెప్పుకుంటూ తన తండ్రిని ఆశ్రయించే సందర్భాలు చూసినప్పుడు తాను కూడా సమాజానికి సేవ చేయాలనే సంకల్పం పెరిగిందని చెప్పారు. ఆ ఆలోచనతోనే బీటెక్ చదువుతున్న సమయంలో సివిల్ సర్వీసులను లక్ష్యంగా పెట్టుకుని కృషి చేసి ఈ విజయాన్ని సాధించానన్నారు. హర్షిత తండ్రి విజయవాడ ట్రాఫిక్ సీఐగా పనిచేస్తున్న సుధాకర్ అన్న విషయం తెలిసిందే.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ప్రముఖ రచయిత, ఏపీజే ఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు అన్నవరపు బ్రహ్మయ్య, ఏపీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి,రచయిత యేమినేని వెంకటరమణ, యాత్ర లోకం మాసపత్రిక సంపాదకులు తాళ్లూరి అనిల్ కుమార్, వసంత ప్రభ దినపత్రిక సంపాదకులు వసంత్ తదితరులు హర్షితతో పాటు ఆమె మాతృమూర్తిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# ఎంపీ కేశినేని చిన్నిని విమర్శించే స్థాయి దేవినేని అవినాష్ కి లేదు

ఎంపీపై అవినాష్ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన పిళ్ళా శ్రీనివాస్



**విజయవాడ పశ్చిమ మార్చి 11: (వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్నిని విమర్శించే స్థాయి వైసిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ కు లేదని, అవినాష్ ఆ విషయాన్ని అర్థం చేసుకుని మాట్లాడాలని తెలుగుదేశం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పిళ్ళా శ్రీనివాసరావు ఘాటుగా విమర్శించారు. బుధవారం గొల్లపాలెం గట్టు వద్ద ఉన్న తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎంపీ కేశినేని చిన్ని అవినీతిపరుడని, మట్టి, రేషన్ మాఫియాలను పెంచి పోషిస్తున్నాడని అర్థంపర్థం లేకుండా ఆరోపణలు చేస్తున్న దేవినేని అవినాష్ ముందు నీ కుటుంబం పై ఉన్న మచ్చ చూసుకో అంటూ ఘాటుగా ధ్వజమెత్తారు. గతంలో దేవాలయం వంటి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం పై దాడి, మాజీ కార్పొరేటర్ పై దాడి చేసి కన్ను పోగొట్టింది, అలాగే తెలుగుదేశం నాయకులు పట్టాభి ఇంటిపై దాడి చేసి ధ్వంసం చేసింది నీ మనుషులు కాదా, ఈ సంఘటనలతో రౌడీయిజం ఎవరిదో తెలియడం లేదా అంటూ దేవినేని అవినాష్ ను నిలదీశారు. గతంలో వైసిపి ప్రభుత్వం హయాంలో కాకినాడ పోర్ట్ లో నాటి వైసిపి నేత ద్వారంపూడి కి సంబంధించిన వేలాది టన్నుల రేషన్ బియ్యం పట్టుకున్నారని , అవినీతికి కేరాఫ్ అడ్రస్ వైసిపి పార్టీ అని పిళ్ళా శ్రీనివాస్ విమర్శించారు. కోట్లాది రూపాయల తన సొంత ధనాన్ని ప్రజల కోసం ఖర్చు పెడుతున్న ఎంపీ కేశినేని శివనాథ్ ను విమర్శించే అర్హత, స్థాయి అవినాష్ కు లేవని ధ్వజమెత్తారు. ఇలాగే అర్థం పర్థం లేని అవినీతి ఆరోపణలు చేసుకుంటూ వెళ్తే అవినాష్ కు ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఇటీవల నెమలి దేవస్థానంలో ఎంపీ కేశినేని శివనాథ్ చేతిలో నుంచి దేవునికి సమర్పించే పట్టు వస్త్రాలను లాక్కున్న తిరువూరు ఎమ్మెల్యే కొలికి పూడి శ్రీనివాసరావు వ్యవహార శైలి సరి కాదని పిళ్ళా శ్రీనివాస్ ఖండించారు. తనకు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పదవిని ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట

- యూనివర్శిటీ స్థాయి శిక్షణకు శ్రీకారం
- కృష్ణా వీసీ ప్రొఫెసర్ కూన రాంజీ







**విజయవాడ పశ్చిమ, మార్చి 11:(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యార్థుల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు ప్రాధాన్యత ఇస్తూ, ఆ దిశగా వారికి అత్యుత్తమ శిక్షణ ఇచ్చేందుకు తమ విశ్వవిద్యాలయం అధిక ప్రాధాన్యత ఇస్తోందని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కూన రాంజీ అన్నారు. విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ, పీజీ, ఫార్మసీ, ఇంజినీరింగ్, ఫిజికల్ ఎడ్యుకేషన్, లా కళాశాలల ప్రిన్సిపాల్స్, ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ విభాగాధిపతులతో బుధవారం కొత్తపేటలోని కె.బి.ఎన్ కళాశాలలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంజీ మాట్లాడుతూ విద్యార్థులను జాబ్ హోల్డర్స్ గా కాకుండా జాబ్ క్రియేటర్స్ గా తీర్చిదిద్దాలని, అవుట్ కమ్ బేస్డ్ విద్యకు కళాశాలలు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విద్యార్థులకు చదువుతో పాటు ఉద్యోగావకాశం కల్పించేలా పరిపుష్టం కావాలన్నారు. ప్రతి కళాశాల పూర్వవిద్యార్థుల డేటా పూర్తిస్థాయిలో నిర్వహించాలని, పూర్వవిద్యార్థుల సహకారంతో ప్రస్తుత విద్యార్థులకు ఎన్నో ఉత్తమ అవకాశాలు కల్పించటం సాధ్యమవుతుందన్నారు. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ తో కలసి విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఏప్రిల్ నుంచి ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. అన్ని కళాశాలల అధిపతులు తమ విద్యార్థులను ఈ శిక్షణకు పంపించేలా బాధ్యత తీసుకోవాలన్నారు. మ్యాజిక్ బస్ ఫౌండేషన్ సీనియర్ డైరెక్టర్ ఆర్సింగ్ మాట్లాడుతూ మాంటిస్సోరి కాలేజీ ప్రాంగణంలోని యూనివర్శిటీ పీజీ సెంటర్ లో సోమవారం నుంచి శుక్రవారం వరకు శిక్షణ ఇస్తామని, శనివారం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించి, విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పారు. యూనివర్శిటితో కలిసి తమ ఫౌండేషన్ పక్షాన విద్యార్థులకు వివిధ నైపుణ్యాల్లో ఉచిత శిక్షణ ఇస్తామన్నారు. యూనివర్శిటీ ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ వై.కె.సుందర కృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. ఉష, రెక్టార్ ప్రొఫెసర్ ఎం.బసవేశ్వరరావు, మ్యాజిక్ బస్ ఆంధ్ర, తెలంగాణ ప్రాంత డి.జి.ఎం శేఖర్ బాబు, కె.బి.ఎన్ కళాశాల సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు పూర్తిగా మోసం చేసింది

**రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి మైనారిటీ. బాజీ బాబా.**



**విజయవాడ పశ్చిమ మార్చి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ నియోజకవర్గం 55వ డివిజన్లో నైజాం గేట్ సెంటర్.మైనారిటీకార్యాలయంలోబాజీ బాబా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.ఎన్నికల సమయంలో ముస్లింలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం, ఇప్పుడు ఒక్క హామీని కూడా అమలు చేయకుండా ముస్లిం సమాజాన్ని తీవ్రంగా నిరాశపరిచిందని ఆరోపించారు.ఎన్నికల ముందు ఎంతో ఘనంగా ప్రకటించిన షాది తోఫా పథకం ఎక్కడుంది? ముస్లింయువతుల. వివాహాలకు ఆర్థికసహాయంఅందిస్తామని చెప్పి చివరకు మాట తప్పింది కూటమి ప్రభుత్వమన్నారు.ముస్లిం యువతకుఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, జాబ్.మేళాలునిర్వహిస్తామని, స్కిల్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని చెప్పి మరోసారి మోసం చేస్తున్నారు. ఎంతో ప్రచారం చేసిన జాబ్ క్యాలెండర్ ఎక్కడుంది? యువతకు ఇచ్చిన ఆ హామీ ఎందుకు అమలు కావడం లేదని దుయ్యబట్టారు.ముస్లిం బిడ్డలకు అందాల్సిన తల్లికి వందనం పథకం మొదటి ఏడాది డబ్బులు ఎక్కడికి వెళ్లాయి ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ముస్లిం అక్కాచెల్లెమ్మలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ 1500 ఇస్తామని చెప్పిన హామీ ఏమైంది? నిరుద్యోగ యువతకు నెలకు రూ 3000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేసింది ఈ ప్రభుత్వమే కాదా అంటూ ప్రశ్నించారు.ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు పెట్టుకున్న ముస్లిం సోదరులకు ఇప్పటి వరకు ఒక్క ఇల్లు స్థలం అయినా ఇచ్చారా? ముస్లిం కుటుంబాలకు కాలనీ ఇళ్లు ఎక్కడ ఉన్నాయి.ముస్లిం సోదరులు, సోదరిమణులకు వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్లు కొత్తగా ఒక్కటి అయినా ఇచ్చారా సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పి ఆ హామీ ఎందుకు అమలు చేయడం లేదని ధ్వజమెత్తారు.ముస్లింమైనారిటీసోదరులకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఆ హామీనిపూర్తిగా మరిచిపోయింది కూటమిప్రభుత్వమన్నారు.ఉర్దూ స్కూళ్ల సంఖ్య పెంచుతామని చెప్పి, ప్రస్తుతం ఉన్న స్కూళ్లను కూడా పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది.ఇవన్నీ పక్కనబెట్టి నేడు ఇఫ్తార్ విందులు ఇచ్చి ముస్లిం సమాజానికి అన్నీ చేస్తున్నామన్నట్లు చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం.గత వైసిపి ప్రభుత్వంలో మా అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి మైనారిటీలకు గుండెలకు హత్తుకునే మహోత్తరమైన పథకాలుఅమలుపరిచారని విజయవాడ పశ్చిమనియోజకవర్గంమాజీ మంత్రి వేల్లంపల్లి శ్రీనివాస్ రావు వందలాదికోట రూపాయలతోపశ్చిమనియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచారు అని. బాజీబాబా. కొనియదారుముస్లింమైనారిటీసోదరులకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని కూటమిప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

## ఆదూరుపల్లి గురుకులం లో విద్యార్థులకు అవగాహన సదస్సు

**ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు పై అవగాహన**






**చేజర్ల మార్చి 11 (వార్తాప్రభ)** స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి హేనా సుజన్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లా చేజర్ల మండలం లోని ఆదూరుపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో బుధవారం బాలికల విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సఖి వన్ స్టాప్ సెంటర్ నుంచి శారద మాట్లాడుతూ పిల్లలకు చైల్డ్ మ్యారేజ్ మరియు పోక్సో పోష్ యాక్ట్ గురించి చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.అలాగే బాలికలకు హెల్ప్ లైన్ నంబర్స్ గురించి 1098,181,112 వివరించడం జరిగినది.అలాగే ఐసిడిఎస్ ఆత్మకూరు ప్రాజెక్టు పరిధిలోని చేజర్ల సెక్టార్ సూపర్వైజర్ పద్మ మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తెలిపారు. బాల్యవాహాలు చేసుకుంటే కలిగే నష్టాలు గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి నెల్లూరు సఖి వన్ స్టాప్ సెంటర్ శారద కేస్ వర్కర్ మెడికల్ లీలావతి మరియు ప్రిన్సిపాల్ హెచ్.పద్మజ ఫ్యాకల్టీ భువనేశ్వరి సునీత చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ నుంచి మున్వర్ పాల్గొనడం జరిగింది

## స్వర్గపురిలో మరమ్మతులన్నీ త్వరగా పరిష్కరించాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ మార్చి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్వర్గపురిలో మరమ్మతులన్నీ త్వరగా పరిష్కరించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా కృష్ణలంక, రాణి గారి తోట ప్రాంతాలన్ని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని స్వర్గపురి అన్నిటిలో ఎటువంటి మరమ్మతులు ఉండరాదని, అక్కడ ఎటువంటి సమస్య ఉన్న వెంటనే పరిష్కరించి అన్ని వసతులు పూర్తి స్థాయిలో కల్పించాలని అధికారులను ఆదేశించారు. కృష్ణలంక నేతాజీ బ్రిడ్జి వద్ద ఉన్న వర్టికల్ గార్డెను అభివృద్ధి చేయాలని, అందంగా ఉంచుకుంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఉన్నారు. ఏపీఎస్ఆర్ఎం అన్న క్యాంటీన్ పరిశీలించి అన్న క్యాంటీన్లో ఎటువంటి సమస్య ఉండరాదని నోడల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. షమ్మి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, ఎస్టేట్ ఆఫీసర్ ఏ శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ గోపాల నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామం సర్వరోగనివారిణి

**- కెయూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా. రాంబాబు**
**- వర్సిటీ తైక్వాండో జట్టు ఎంపిక**



**మచిలీపట్నం మార్చి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నేటి కాలమాన పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ కనీసం అర్థగంట వ్యాయామం చేయడం అవసరమని, అలా చేయకపోతే ఎన్ని లక్షలు ఉన్నా ఎవరు కాపాడలేరని కృష్ణా విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు పేర్కొన్నారు. బుధవారం విశ్వవిద్యాలయ ఇండోర్ స్టేడియం లో అంతర్ విశ్వవిద్యాలయ తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు, కృష్ణా విశ్వవిద్యాలయం జట్టు ఎంపిక కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులే నిజమైన ఆరోగ్యవంతులు అని, వారిని చూసి తమ జీవన విధానాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం బాలబాలికలకు వేరువేరుగా పోటీలు నిర్వహించారు. తదుపరి కృష్ణా విశ్వవిద్యాలయ జట్టును ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి.గోపి, తైక్వాండో రిఫరీ లు, పలు కళాశాలలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ లు పాల్గొన్నారు.

# అసత్యాల విషజీవి జగన్ - మంత్రి వాసంశెట్టి సుభాష్ ధ్వజం

**అమరావతి,మార్చి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జగన్‌రెడ్డి అబద్ధాలు, మోసాలు తెలుసుకున్న ప్రజలు, వైసీపీని పాతాళంలో పాతరేసినా ఆయన తీరు లోమార్పు రావడం లేదంటూ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆక్షేపించారు. అబద్ధాలు, అసత్యాలతోకూటమి ప్రభుత్వంపై జగన్ రెడ్డి విషం కక్కుతున్నారని వాసంశెట్టి సుభాష్ మండిపడ్డారు.గత అయిదేళ్ళపాలనలో దోపిడీ చేసిన బాగోతాలు బయటపడడంతో సమాధానం చెప్పే దమ్ము లేని దద్దమ్మ జగన్ అంటూ ఘాటుగా విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో అప్పులు పెరిగిపోతున్నాయంటూ ప్రజలను తప్పుదారి పట్టించేందుకు జగన్ నానా యాగీ చేస్తున్నాని ఆయన ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు.
అప్పులు ఎలా, ఎందుకు, ఎవరి పాలనలో ఎంత పెరిగాయో ప్రజలకు నిజాలు తెలియవనుకోవడం జగన్ అవివేకానికి నిదర్శనమన్నారు.జగన్‌రెడ్డి అయిదు సంవత్సరాల పాలనలో రాష్ట్ర అప్పులు ఏ స్థాయికి చేరాయో అందరికీ తెలుసని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఆయన ఛిన్నాభిన్నం చేసిన ఉదంతం ఇంకా ప్రజలు మరచిపోలేదని వాసంశెట్టి సుభాష్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అభివృద్ధిని పక్కన పెట్టి తన రాజకీయ ప్రయోజనాల కోసం ఉచిత పథకాలు, ప్రచారం పేరుతో అప్పులు చేసి రాష్ట్రాన్ని దోపిడీ చేశారని ఆయన ఎద్దేవా చేశారు. నేడు రాష్ట్ర అప్పులు పెరిగిపోతున్నాయని సిగ్గు లేకుండా సుద్దపూస మాటలు చెబుతున్నారంటూ జగన్ పై సుభాష్ వ్యంగ్యస్త్రాలు సంధించారు.తన పాలనలో చేసిన ఆర్థిక దోపిడీ మరుగున పడేలా, ప్రస్తుత కూటమి



ప్రభుత్వంపై విషప్రచారం చేయడం సిగ్గు అనిపించడం లేదా? అని జగన్ రెడ్డిని మంత్రి సుభాష్ ప్రశ్నించారు. అప్పులు చెయ్యడం తప్పు కాదు. కానీ వాటిని దేని కోసం చేస్తున్నారన్నది ప్రజలందరూ గ్రహిస్తున్నారు. ప్రస్తుతం కూటమిప్రభుత్వం తీసుకునే అప్పులు పెట్టుబడులు రావడానికి, మౌలిక వసతులు, పరిశ్రమలు, ఉద్యోగాల కల్పనకు, ఆర్థిక వృద్ధికి అవసరమైన అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణం కోసమేనన్న సంగతి ప్రజలందరికీ తెలిసినా ఏమి తెలియని రాజకీయ అజ్ఞాని జగన్ రెడ్డి అంటూ విమర్శించారు.జగన్ పాలన రాష్ట్రాన్ని అప్పుల భారంతో బలహీనపరిస్తే, కూటమి ప్రభుత్వం అప్పులను అభివృద్ధిగా మార్చే కృషి చేస్తోందని సుభాష్ తెలిపారు.
పదకొండు మంది వైసీపీ ఎమ్మెల్యేల గురించి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన కామెంట్ కూడ జగన్ రెడ్డి సరిగా అర్థం కానట్టు ఉందని ఎద్దేవా చేశారు. పవన్ చేసింది పొగడ్త అనుకుని చంకలు బాదుకుంటున్న వైసీపి వాళ్ళను చూసే జాలివేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ప్రధాని అవుతారంటూ మీడియాలో వస్తున్న కథనాలపై జగన్ అక్కసు వెళ్ళగక్కడానికి మంత్రి సుభాష్ తీవ్రంగా ఆక్షేపించారు. జగన్ రాజకీయాల్లోకి రాకముందే దేశ రాజకీయాల్లో చక్రం తిప్పిన రాజకీయ దురంధరుడు చంద్రబాబు అన్నారు. ప్రధాన మంత్రి అవకాశాలు వచ్చినగాని రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆ పదవిని త్యజించిన వ్యక్తి చంద్రబాబు అనే సంగతి జగన్ కు తెలియకపోవడం శోచనీయమన్నారు. అసలు. జగన్ సీఎంకు తక్కువ, ఎమ్మెల్యేకు ఎక్కువ అలాంటి వ్యక్తా చంద్రబాబుపై కామెంట్ చేసే హక్కు ఎక్కడదని సుభాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే వచ్చే ఎన్నికల్లో ఒక్క సీటు అయినా దక్కుతుందనే విషయాన్ని జగన్ గ్రహిస్తే మంచిదని సుభాష్ హితవు పలికారు.

## అభ్యుదయ యువశక్తి సంఘం వారి ఆధ్వర్యంలో అన్నదానం





**రెడ్డిగూడెం మార్చి 11 (వార్తాప్రభ ప్రతినిధి )**రెడ్డి గూడెం గ్రామ దళితవాడ తూర్పు గూడెం వృద్ధాశ్రమ ంలో అనాధ, నిరుపేద వృద్ధులు, వికలాంగులకు అన్నదానం కొనసాగుతుందని అభ్యుదయ యువశక్తి సంఘం అధ్యక్షులు చింతిరాల వెంకటేశ్వరరావు తెలిపారు. దళితవాడ గ్రామ పెద్ద అయినా వైస్సార్సీపీ సీనియర్ నాయకులు చాట్ల ఆదియ్య చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడమైనదని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఆదియ్య మాట్లాడుతూ మనసేవే – మాధవసేవని ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలన్నారు. 2005 వ సంవత్సరం నుంచి అభ్యుదయ యువశక్తి సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న సేవలు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో అభ్యుదయ యువ శక్తి సంఘం ఉపాధ్యక్షులు నమ్మిక శివనాగులు కోశాధికారి తాళ్లూరు ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## హోమ్ కంపోస్ట్ డస్ట్ బిన్‌ల పంపిణీ



**ఇబ్రహీంపట్నం, మార్చి 11(వార్తా ప్రభ ప్రతినిధి):** మున్సిపల్ కార్యాలయంలో క్లీన్ ఇండియా -- క్లీన్ ఆంధ్ర పథకంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో కొండపల్లి మున్సిపాలిటీలో హోమ్ కంపోస్ట్ డస్ట్ బిన్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపల్లి పురపాలక చైర్మన్ మరియు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాలను సాధించేందుకు మెప్మా సిబ్బంది కృషి చేయాలని ఆయన కోరారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసులు మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ మరియు స్వచ్ఛ భారత్ కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఇంట్లో చెత్త నుంచి హోమ్ కంపోస్ట్ తయారు చేసుకునే విధంగా అలవాటు చేసుకోవాలని తెలిపారు. హోమ్ కంపోస్ట్ తయారు చేయడం వల్ల పరిసరాలు శుభ్రంగా ఉండటంతో పాటు అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉంటాయని, టైఫాయిడ్, మలేరియా వంటి జ్వరాలు రాకుండా నివారించవచ్చని అన్నారు. అలాగే ఇళ్లలో నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, మురుగు కాలువల్లో చెత్త వేయరాదని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు చుట్టుకుదురు వెంకటేశ్వరమ్మ, సెక్రటరీ హసీనా, కౌన్సిలర్ చుట్టుకుదురు వాసు, కొత్తపల్లి ప్రకాష్, మెప్మా సి.ఎం.ఎం శ్రీధర్, సి.ఓ నరసమ్మ, ఆర్పీలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచనలో కామన్ హెల్త్ ప్రశంసా పత్రాలు



**పెనుగంచిప్రోలు, మార్చి 11( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు గ్రామంలోని స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు రామచంద్ర మిషన్ వారు నిర్వహించిన వ్యాసరచనలో ప్రశంసా పత్రాలను బుధవారం నాడు హెచ్ఎం నక్కా బాబురావుకు అందజేశారు. గత ఏడాది అక్టోబరులో హార్ట్ ఫుల్ నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్, రామచంద్ర మిషన్ లు కామన్ వెల్త్ తో కలిసి సంయుక్తంగా వ్యాసరచన నిర్వహించాయి. దీనికిగాను పాఠశాలకు , నిర్వహించిన ఉపాధ్యాయులు ముక్కా సత్యనారాయణకు ప్రత్యేక అభినందన పత్రం మరియు పాల్గొన్న ఇరవై మంది విద్యార్థినులకు విడివిడిగా ప్రశంసా పత్రాలు ప్రత్యేక ప్రతినిధి ద్వారా పంపించారు. ఈ సందర్భంగా హెచ్ఎం నక్కా బాబురావు మాట్లాడుతూ ఇటువంటి ప్రతిభాపాటవ పోటీలు విద్యార్థులలోని అంతర్గత శక్తులు సామర్థ్యాన్ని వెలికి తీస్తాయని తెలిపారు. విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముక్కా సత్యనారాయణ వేగినేటి రమణ, ప్రమీల, స్వర్ణభారతి, త్రివేణి, స్వాతి శిల్ప, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## చిరమణ హైస్కూల్ కు స్వచ్ఛ విద్యాలయాల సర్టిఫికేట్ల బహూకరణ

**కలెక్టర్ హిమాన్ను శుక్లా చేతుల మీదగా సర్టిఫికెట్లు అందజేత**

**అనుమసముద్రంపేట మార్చి 11 (వార్తాప్రభ)** మండలంలోని చిరమణ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్వచ్ఛ విద్యాలయ సర్టిఫికెట్ ను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ హిమాన్ను శుక్ల చేతుల మీదుగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మి దివంగత కంచర్ల శేషయ్య నాయుడు మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు యు.అంకయ్య చౌదరిలకు అందజేశారు.ఈ మేరకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.భారత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ హరిత విద్యాలయంలో భాగంగా జిల్లాలోని అన్నీ పాఠశాలలను సమగ్రంగా పరిశీలన చేయడం జరిగింది.అందులో బాగంగా నీటి వసతి మరుగుదొడ్ల పరిశుభ్రత హ్యాండ్ వాషింగ్ పాఠశాలలో పచ్చదనం అనగా చెట్ల పెంపకం ఇలాంటి మొత్తం సూచికలను సమగ్రంగా సర్వే చేసి జిల్లాలో మొత్తం ఎనిమిది ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేశారు. అందులో ఏఎస్ పేట మండలం చిరమణ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంపిక కావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ హిమాన్ను శుక్లా చేతుల మీదుగా ఉత్తమ పాఠశాల ప్రధానోపాధ్యా యులకు కలెక్టర్ చాంబర్లో సర్టిఫికేట్ ను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ స్వచ్ఛ విద్యాలయాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అభినందనలు తెలియజేసినట్లు తెలిపారు.ఈ



కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రాజా బాలాజీ రావు సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి వెంకట సుబ్బయ్య సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబలిజింగ్ అధికారి గోగుల రమణయ్య మరియు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్.



**మచిలీపట్నం మార్చి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ మాయలో జీవితాలను నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ వి .విద్యాసాగర్ నాయుడు అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా లో బెట్టింగ్ రాయుళ్లను పట్టుకోవడానికి జల్లెడ పట్టారు. అందులో భాగంగా బుధవారం మచిలీపట్నం బస్ స్టాండ్ ఎదుట, వీవీఎస్ గ్రాండ్ హోటల్ సమీపంలో ఒక వ్యక్తి ఆర్ 777, రాధే ఎక్స్చేంజ్ వంటి అనధికార యాప్‌ల ద్వారా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు రాబడిన విశ్వసనీయ సమాచారం మేరకు, చిలకలపూడి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఉడిమూడి చంటి సిబ్బంది, మధ్యవర్తులతో కలిసి వెళ్లి తనిఖీ నిర్వహించారు. అక్కడ అనుమానాస్పదంగా తిరుగుతున్న కేశవ కృష్ణ వ్యక్తిని పట్టుకుని విచారించి తన వద్ద నుండి నగదును సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా పోలీసుల బెట్టింగ్ యాప్‌ల ద్వారా డబ్బులు పెట్టి బెట్టింగ్ ఆడటం వల్ల ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. అందువల్ల ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ బెట్టింగ్ కార్యకలాపాలలో పాల్గొనకూడదు అని హెచ్చరించారు. అలాగే తమ పరిసర ప్రాంతాలలో ఎవరైనా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ లేదా ఇతర జూద కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు..

## రుయా ఆసుపత్రిలో ఉచితముగా గ్లకోమా పరీక్షలు చేయించుకోండి-ప్రిన్సిపల్ డాక్టర్ జి.రవి ప్రభు

**తిరుపతి : మార్చి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎస్వీ వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి ప్రాంగణంలో గ్లకోమా పరీక్షలు మీద అవగాహన ర్యాలీ ని ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపల్ డాక్టర్ జి.రవి ప్రభు ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గ్లకోమా అనేది కళ్ళకు సంబంధించిన వ్యాధి, కంటి లోపల పీడనము పెరిగి కంటి నరాన్ని చచ్చుబడిపోయేటట్లు చేస్తుంది. తద్వారా నెమ్మదిగా కనుచూపు తగ్గిపోతుంది. గ్లకోమా ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలు కనబడక పోవచ్చు, అయితే 40 ఏళ్లకు పైబడిన వ్యక్తులు తరచుగా కంటి అద్దాలు మార్చవలసి రావడం.వెలుతురు చుట్టూ రంగుల వలయం కనబడటం, తరచుగా తలనొప్పితో పాటు గా కంటి ఎరుపు, వాంతులు, కనుగ్రుడ్డి నొప్పి కలిగి ఉండటం. మొదలగు లక్షణాలు కనిపిస్తాయి అప్పుడు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి కంటి విభాగమును సంప్రదించి ఉచితముగా సేవలను అందుకోవాల్సిందిగా ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవి ప్రభు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ గ్లకోమా పరీక్షలు 35 నుండి 45 ఏళ్ల వయసు ఉన్న ప్రతి ఒక్కరు ఈ పరీక్ష చేయించుకోవాలి అని తెలిపారు. రుయా ఆసుపత్రి,కంటి విభాగాధిపతి డాక్టర్ చలపతి రెడ్డి మాట్లాడుతూ ఈ గ్లకామా పరీక్షలు అన్నీ కూడా ప్రభుత్వ ఆసుపత్రి లలో ఉచితముగా నిర్వహించబడుతుందని గ్లకోమా వారోత్సవాల సందర్భంగా అందరికి




అవగాహన కల్పించి ముఖ్యముగా పిల్లలు, పెద్దలు మరియు వయోవృద్ధులకు ఈ పరీక్షలు ఎంతైనా అవసరమని ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేస్తూ ఆసుపత్రి ప్రాంగణంలో అందరికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ మనోహర్, డాక్టర్ శ్రీనివాసులు, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ, కంటి విభాగ వైద్యులు డాక్టర్ సాధన, డాక్టర్ లక్ష్మీదేవి, డాక్టర్ లక్ష్మి, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సిబ్బంది, జిల్లా వైద్యాధికారి కార్యాలయ సిబ్బంది, వైద్యులు, ఎస్వీ వైద్య కళాశాల యుజి,పిజి వైద్య విద్యార్థులు, నర్సింగ్ కళాశాల నర్సింగ్ విద్యార్థులు, మరియు ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ తదుతరులు పాల్గొన్నారు.

## మెహిరా సేవతో మరొక కుటుంబానికి ఆసరాగా నిలబడిన 'మేము సైతం' టీం లీడర్ మొవ్వ ఫణీంద్ర

**రెండేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న ఆటో ప్రమాద బాధితుడి కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత.**



**ముదినేపల్లి మార్చి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏలూరు జిల్లా,ముదినేపల్లి మండలం,పేయ్యేరు గ్రామానికి చెందిన ప్రత్తిపాటి నాంచారయ్య కుమారుడు సురేష్ రెండు సంవత్సరాల క్రితం ఆటో ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. ఆ ఘటన తర్వాత నుంచి కుటుంబ పోషణ కష్టసాధ్యంగా మారింది. ఇప్పటివరకు ప్రభుత్వంవద్ద నుంచి ఎటువంటి ఆర్థిక సహాయం గానీ, వికలాంగుల పింఛన్ గానీ అందక కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది.ఈ విషయాన్ని తెలుసుకున్న "మేము సైతం" టీం లీడర్ మొవ్వ ఫణింద్ర వెంటనే స్పందించారు. ఆయన ద్వారా ఎన్.హెచ్.ఆర్.సీ లో విధులు నిర్వహిస్తున్న గూడపాటి భానుప్రసాద్ కు సమాచారం అందించగా, వారు కూడా వెంటనే స్పందించి మూడవ వ్యక్తిగా బాధిత కుటుంబానికి సహాయం అందించేందుకు ముందుకొచ్చారుప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం లేదా పింఛన్ వచ్చే వరకు తమ మనుమరాలు పాశర్ల మెహిరా పేరుతో ప్రతి నెలా నిత్యావసర సరుకులు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు బాధిత కుటుంబానికి అవసరమైన సరుకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బందేల విజయసాగర్, పాగోలు విజయ్, ఎర్రంశెట్టి శివ, కోటే ప్రవీణ్, దాసరి ప్రకాష్, కన్నా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాధితుడు ప్రత్తిపాటి సురేష్ మాట్లాడుతూ, తమ కష్టకాలంలో అండగా నిలిచిన మేము సైతం టీం లీడర్ మొవ్వ ఫణింద్ర, గూడపాటి భానుప్రసాద్, పాశర్ల మెహిరాలాకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆడపిల్లలకు గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణ వ్యాక్సినేషన్

**వాక్సినేషన్ డ్రైవ్ లో పాల్గొన్న రావి పెంచల్ రెడ్డి , వీరరాఘువ రెడ్డి**



**చేజర్ల మార్చి 11 (వార్తాప్రభ)** నెల్లూరు జిల్లా చేజర్ల మండలం చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో హెచ్ పి వి వాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా 14 సంవత్సరములు నిండి 15 సంవత్సరము లోపు ఆడపిల్లలకు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ నివారణకు కొరకు బుధవారం చేజర్ల పరిషత్ ఉన్నత పాఠశాల మరియు లుంబిని హై స్కూల్ పరిధిలోని పిల్లలకు 24 మందికి హెచ్పివి వాక్సిన్ వేయడము జరిగినది.ఈ కార్యక్రమము కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వము సంయుక్తంగా మంచి మనసుతో లాంచ్ చేయడము జరిగినది.ఈ కార్యక్రమములో చేజర్ల మాజీ యం.పీ.పీ టీడీపీ సీనియర్ నాయకులు రావి పెంచలరెడ్డి మరియు ప్రస్తుత పి.ఏ.సి.యస్. చైర్మన్ బూదళ్ళ వీర రాఘవ రెడ్డి మరియు చేజర్ల పి.హెచ్.సి. ప్రధాన వైద్యాధికారులు శ్రీమతి డా.షైక్ మెహతాబ్ మరియు వైద్యాధికారి డా.అంశుధర్ సిహెచ్ఓ పిహెచ్ఎన్ హెచ్వి అలాగే స్టాఫ్ నర్స్ ఎమ్ఎల్పిహెచ్ లు ఫార్మసిస్ట్ మరియు తదితర ఎంపిహెచ్ఏలు ఆశావర్కర్లులు పాల్గొనడం జరిగినది.

## చేజర్లలో 5 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**రైతులు సద్వినియోగించుకోండి... వ్యవసాయ అధికారి హిమబిందు**



**చేజర్ల మార్చి 11 (వార్తాప్రభ)** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు చేజర్ల మండలంలో 5 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.గతంలో మాముడూరు పాతపాడు యనమదల రైతు సేవా కేంద్రాల్లో మూడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.రీ షెడ్యూల్ ప్రకారంగా ఇప్పుడు ఐదు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.మామూడూరు ఏటూరు యనమదల చేజర్ల నాగుల వెల్లటూరు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి పి.ఎస్ హిమబిందు తెలిపారు.చేజర్ల మండలంలోని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.

## బచ్చుపేట వెంకటేశ్వర స్వామి దేవస్థాన నూతన పాలకమండలి ప్రమాణం.



**మచిలీపట్నం మార్చి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక బచ్చుపేటలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు బుధవారం నూతన పాలకమండలి చైర్మన్ గా ముత్తేవి రవికాంత్ ప్రమాణస్వీకారం చేశారు. పాలకమండలి సభ్యులుగా ఐనంపూడి రాజశేఖర్, తాడేపల్లి హరి గోపాల్ రావు,తోట లక్ష్మీకుమారి, బోయిన నాగలక్ష్మి, పిట్టా సౌమ్యశ్రీ, ఎం.లావణ్య, చలమల శెట్టి రామకృష్ణ గాంధీ, కొడాలి వెంకటేశ్వరమ్మ, ఆరెపల్లి దుర్గాభవాని,దేవరపల్లి చక్రవర్తి,ముత్తేవి కృష్ణప్రసాద్ ప్రమాణస్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, టిడిపి కార్పొరేటర్ దేవరపల్లి అనిత, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పివీ ఫణి కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు లోగిశెట్టి వెంకటస్వామి, ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ కి ఘన నివాళులు



**విజయవాడ పశ్చిమ మార్చి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయంలో ఛత్రపతి శివాజీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఛత్రపతి శంభాజీ మహరాజ్ చిత్ర పఠానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. హిందూ సనాతన ధర్మ పరిరక్షకుడు, సనాతన ధర్మ యోధుడిగా భారత దేశ చరిత్రలో శివాజీ పేరు చిరస్మరనీయమన్నారు.. కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, విశ్వహిందూ పరిషత్ నాయకుడు శివాజీ, టీడీపీ నాయకుడు వక్కలగడ్డ భాస్కరరావు, కూటమి నాయకులు, సుజనా మిత్ర కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు..

## అందరి సహకారం మరువలేనిది

**- అభినందన వీడ్కోలు సభలో సీఐ చంద్రశేఖర్**



**ఇబ్రహీంపట్నం, మార్చి 11 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం పదవీకాలం సమయంలో అందరి సహకారం మరువలేనిదని సీఐ ఎ.చంద్రశేఖర్ అన్నారు. విజయవాడ స్పెషల్ బ్రాంచి సీఐగా బదిలీ అయిన చంద్రశేఖర్ అభినందన వీడ్కోలు సభ పోలీస్ స్టేషన్ లో మంగళవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం వచ్చిన మొదట్లో కొంత ఇబ్బందికి గురైనా అందరి సహకారంతో విజయవంతంగా పదవీకాలం పూర్తి చేసినట్లు తెలిపారు. తన పదవీ కాల సమయంలో అనేక సంఘటనలు జరిగినా వీలైనంత త్వరగా కేసులు పరిష్కారం జరిగాయన్నారు. స్టేషన్ సిబ్బంది, రాజకీయ ప్రముఖులు, మీడియా, ప్రజలందరి సహకారంతో పదవీకాలంలో అనేక కఠిన సమస్యలు ఎదుర్కొన్నా విజయవంతంగా పరిష్కారం చేసినట్లు తెలిపారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సీఐ చంద్రశేఖర్ ను పోలీస్ సిబ్బంది దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. నూతన సీఐ ఎ.సుబ్రహ్మణ్యంకు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎస్సైలు సేనాపతి శ్రీనివాసరావు, బోనగిరి రాజు, పురుషోత్తం, చక్రధర్, సత్యవతి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న టీడీపీ నేత "చింతల"



**పెనుగంచిప్రోలు, మార్చి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెనుగంచిప్రోలు లో రంజాన్ మాసంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ప్రార్థనలు జరిపారు., ప్రతి సంవత్సరం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇవ్వటం ఆనవాయితీ నీ పురస్కరించుకొని ఈరోజు డౌన్ సెంటర్ దగ్గర ఉన్న మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కర్ల వెంకటనారాయణ,మాజీ జెడ్పిటిసి గజ్జి కృష్ణమూర్తి, ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ బాబు, తెలుగుదేశం పార్టీ విజయవాడ పార్లమెంట్ అధికార ప్రతినిధి నలమోలు వెంకట శివరామకృష్ణ ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు,మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాదల శ్రీనివాసరావు, కన్వీనర్ బోళ్ల రవికుమార్,కాకాని బ్రహ్మశీ గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్ బాబు,మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ అజాద్, షేక్ ఆలీ,నల్లపునేని కొండ,ముండ్లపాటి ప్రభాకర్ రావు ముండ్లపాటి రాము మండల బీసీ సెల్ అధ్యక్షులు మూసిబోయిన కృష్ణ ,ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు రమేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు లగడపాటి ప్రవీణ్, మాదినేని వెంకట్రావు ,మాదినేని విక్రం, మాదినేని శివా,కెవిఆ ర్ స్కూల్ విద్యాకమిటీ చైర్మన్ సముద్రాల రామారావు,తాటిపూడి సత్యం బాబు,దొడ్ల కొండ, కంభం చిరంజీవి, దేవరశెట్టి రాంబాబు, కనపర్తి శ్రీను, ముళ్లగిరి రాంబాబు, బాడిశా చిన్న మీరయ్య, చింతల పాండవులు, షేక్ సుభాని,తదితరులు పాల్గొన్నారు,

## మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే వనమాడి కొండబాబు**



**కాకినాడ మార్చి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.ప్రధానమంత్రి మత్స్య సంపదన యోజన పథకం ద్వారా సముద్రంలో చేపల వేట చేయు మత్స్యకారులకు సబ్సిడీపై మంజూరి అయిన బోటు ఇంజన్లు,గూడ్స్ ఆటోను బుధవారం జగన్నాధపురం ఎమ్మెల్యే స్వగృహం నందు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, మత్స్యకారు నాయకులు నాగిడి నాగేశ్వరరావు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ సముద్రంలో చేపల వేట సాగిస్తూ జీవనం సాగిస్తున్న మత్స్యకారు కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక తోడ్పాటు అందించి వారి ఆర్థిక ఎదుగుదలకు కృషి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, మత్స్యకారులు నూతన సాంకేతిక పరిజ్ఞానమును ఉపయోగించుకొని చేపల ఉత్పత్తిని పెంచి ఆర్థికంగా ఎదగాలనే దృఢ సంకల్పంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్య ఉద్దేశ్యమని, దానిలో భాగంగానే నేడు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ద్వారా 40 % సబ్సిడీపై ఇంజిన్లు, మూడు చక్రాల వాహనం (ఆటో) అందించడం జరిగిందని, కోపనాతి దేవరాజు, వంక రంగరాజు, కోపనాతి రాజు, తెనాలి రమణ లకు సుమారు రూ. 1,33,280ల విలువ చేసే ఇంజన్,3,13,280 విలువచేసే ఆటో రాగిత ఈస్టర్ రాణిలకు అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అధికారి వి.కృష్ణారావు, మత్స్యశాఖ సహాయ సంచాలకులు కె. కరుణాకర్ రావు, ఆప్కాబ్ ఉపాధ్యక్షులు బలసాడి రంగారావు, బోటు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సంఘాని నాగేశ్వరరావు, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి సి.హెచ్. ఉమామహేశ్వరరావు, మల్లాడి రాజు, రామలింగరాజు, ఎరుపిల్లి రాము, చొక్కా బాబురావు,బడే సత్యారావు, సూరాడ చిన్నారావు,ఎరుపిల్లి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శత చండీ యాగ మహోత్సవాలు

**నేడు పూర్ణాహుతి...భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకుల విజ్ఞప్తి**





**హైదరాబాద్ మార్చి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి):** శత చండీ యాగ మహోత్సవాలు కన్నుల పండువగా సాగుతున్నాయి. హైదరాబాద్ మోతీనగర్‌లోని శ్రీ శృంగేరి శారదా శంకరమఠంలో శ్రీ శంకరీ జగద్విద్యాలయ ఆరాధనోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న యజ్ఞప్రియ మహోత్సవాలు భక్తుల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగాయి . ఈ మహోత్సవాలు శ్రీదేవి సాయిరత్న, శేషయ్య దంపతుల ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో నిర్వహించారు. లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న ఈ పవిత్ర కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు, వేద పారాయణాలు, హోమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. వేద పండితులు వేద మంత్రోచ్ఛారణల మధ్య ఈ యజ్ఞ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో కార్యక్రమాలను వీక్షిస్తూ ఆశీర్వాదాలు పొందుతున్నారు. ఈ మహోత్సవాలు ఐదు రోజుల పాటు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఈ మహోత్సవాలు నాలుగవ రోజుకు చేరుకుని ఘనంగా కొనసాగుతున్నాయి. మహోత్సవాల ముగింపు కార్యక్రమంగా గురువారం ఉదయం 8 గంటల నుండి పూర్ణాహుతి కార్యక్రమంలి అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ప్రత్యేక హోమాలు, పూజలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతాయి. ఈ మహోత్సవాలకు యూసుఫ్‌గూడలోని శ్రీ సాయి త్రిపుర పీఠం ఆధ్వర్యంలో పరమపూజ్య శ్రీ శ్రీ శ్రీ పరమహంస ఆశీస్సులు అందిస్తున్నారు. అలాగే అమెరికాలోని సాయి ధ్యాన మందిర్ దేవాలయం కు చెందిన ఎన్ఆర్ఐ భక్తులు జాహ్నవి , రామకిరణ్ దంపతుల సహకారంతో ఈ మహోత్సవాలు మరింత వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ పవిత్ర మహోత్సవాలలో భాగస్వాములై దైవానుగ్రహం పొందాలని నిర్వాహకులు కోరారు.

# ఘనంగా సావిత్రి బాయ్ పూలే 129 వ వర్ధంతి

**తిరుపతి మార్చి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి):** సావిత్రి బాయ్ పూలే 129 వ వర్ధంతి సందర్భంగా తిరుపతి పద్మావతి మహిళా యూనివర్సిటీ ఎదురుగా ఉన్న ఆమె విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ జి నరసింహ యాదవ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం నరసింహ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే (1831-1897) భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా మరియు"భారతీయ స్త్రీవాద మాతామహి"గా ప్రసిద్ధి చెందారన్నారు. ఆమె తన భర్త జ్యోతిరావ్ పూలేతో కలిసి 19వ శతాబ్దంలో సమాజంలో ఉన్న కుల వివక్ష, అంటరానితనం మరియు మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడారు తెలిపారు.మహిళా , కుల వివక్షపై పోరాటం, విధవలకు అండగా, సత్యశోధక్ సమా ఆమె క్రియాశీలక పాత్ర పోషించారు. 1890లో జ్యోతిరావ్ పూలే మరణించిన తర్వాత, ఆమె స్వయంగా అంతిమ సంస్కారాలు నిర్వహించి సమాజానికి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో అఖిపల్లి లక్ష్మయ్య, కారటి చంద్ర,అశోక్ సామ్రాట్ యాదవ్, అశోక్, రామ రావు, జ్ఞానన శేఖర్,శంకర, మధు సుధన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మాధవరం అతిథిగా బాలానగర్ డివిజన్ లో ఇఫ్తార్ విందు





**కూకట్ పల్లి, మార్చ్ 11(వార్తాప్రభ):** ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి నివాసంలో దావత్-ఎ-ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ గౌసుద్దిన్ ముఖ్య అతిథిలుగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొన్నారు.ఇఫ్తార్ అనంతరం ముస్లిం సోదరుల తో కలసి నమాజు లో పాల్గొన్నరు స్థానిక నాయకులు, మస్జీద్ కమిటీ సభ్యులు, యువకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైనదని తెలిపారు. ఉపవాస దీక్ష ద్వారా ఆత్మశుద్ధి, క్రమశిక్షణ, సహనం మరియు దాతృత్వ భావన పెంపొందుతాయని అన్నారు. రంజాన్ మాసం మనిషిలో మానవత్వాన్ని పెంపొందించే ఆధ్యాత్మిక కాలమని, ఈ నెలలో పేదలకు సహాయం చేయడం, దానం చేయడం, పరస్పర ప్రేమను పంచుకోవడం ఇస్లాం ధర్మం చెప్పే గొప్ప సందేశమని పేర్కొన్నారు.ఈ పవిత్ర మాసం మన అందరికీ శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతను నేర్పుతుందని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు పరస్పరం గౌరవంతో కలిసి జీవించడం ద్వారా దేశంలో సామరస్య వాతావరణం బలపడుతుందని ఆకాంక్షించారు.

## డిజిటల్ అరెస్ట్ పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్‌కు భయపడవద్దు

**-ఏసీపీ వై.ప్రసాదరావు**





**మైలవరం మార్చి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి):**డిజిటల్ అరెస్ట్ పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్‌కు భయపడవద్దని మైలవరం ఏసీపీ వై.ప్రసాదరావు అన్నారు.స్థానిక ఎస్.వి. ఎస్ కళ్యాణ మండపంలో బుధవారం మైలవరం పట్టణంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, షాపు యజమానులు ఆటో యూనియన్ సభ్యులకు ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ క్రైమ్, డ్రగ్స్,మహిళలపై జరిగే నేరాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ ప్రసాద రావు మాట్లాడుతూ ప్రజల రక్షణ కొరకే పోలీసు శాఖ నిబంధనలు అమలు చేస్తుందని తెలిపారు.ముఖ్యంగా సైబర్ క్రైమ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌ను నమ్మకూడదని, ఎవరికి కూడా ఓటీపీ (ఆూ) వివరాలు చెప్పవద్దని సూచించారు.సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో తెలియని లింకులు, ట్రేడింగ్ యాప్‌లు వంటి వాటిపై క్లిక్ చేయడం ద్వారా డబ్బులు కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపివేయకుండా,షాపు యజమానులు తమ దుకాణాల ముందు రోడ్డుపై వస్తువులు లేదా బండ్లు పెట్టి ట్రాఫిక్‌కు అడ్డంకు లు కలిగించవద్దని కోరారు.ఆటో డ్రైవర్లు కూడా ఎక్కడపడితే అక్కడ ప్రయాణికులను ఎక్కించుకోవడం లేదా దింపడం చేయకుండా ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు.అలాగే ఆర్టీసీ బస్సులు కూడా ప్రయాణికులను ఎక్కించేటప్పుడు, దింపేటప్పుడు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలీసు వారి సూచనలను అతిక్రమించే వాహనదారులు షాపు యజమానులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.కిషోర్ బాబు కొన్ని సూచనలు చేశారు.

## కంచర్లపల్లి రత్నాభాయ్ కి నివాళి అర్పించిన వైసీపీ యువ నేత సింహాద్రి వికాస్



**కోడూరు, మార్చి 11 (వార్తా ప్రభ)** :కోడూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ సర్వేయర్ దివంగత కంచర్లపల్లి వెంకటేశ్వరరావు సతీమణి కంచర్లపల్లి రత్నా భాయ్ గత కొద్ది రోజుల క్రిందట చనిపోగా కోడూరులో ఆమె యొక్క దశదినకర్మ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ యువ నేత సింహాద్రి వికాస్ పాల్గొని రత్నబాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జడ్పిటిసి యాదవ రెడ్డి వెంకటసత్యానారాయణ, వైసీపీ మండల కన్వీనర్ పరిశే మాధవరావు,ఎంపీటీసీ బడే హేమ గంగాధర్ రావు, కోట సుబ్రహ్మణ్యం, కంచర్లపల్లి లీలా కృష్ణ, కంచరపల్లి సుధాకర్ బందే నాగరాజు, కటకం కుటుంబ రావు,అమ్మిశెట్టి శివ, తిమ్మన శివకుమార్ తో పాటు స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## పెద్దయ్య ప్రబోధ గీతిక

పెట్టుకున్న నమ్మకము
పెట్టరాదు అమ్మకము
అది అత్యంత నీచము
హర్షించదీ లోకము
కోల్పోతే నమ్మకము
బ్రతుకగును దుర్భరము
మనిషి అవుతాడు మృగము
ఇది అక్షరాల సత్యము
ఉంటేనే నమ్మకము
నిలబడును కుటుంబాలు
బలపడును బంధాలు
విరియును అనురాగాలు
నమ్మకం లేని చోట
విరులు లేని పూదోట
శిథిలమైన రాజు కోట
పనికిరాని ఉప్పు ఊట



**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు,
ఎమ్మిగ నూరు,
సెల్ :9966414580

## జిల్లా పరిషత్ లో కారుణ్య నియామకాలు.

**నియామక పత్రాలు అందించిన ఉప్పాల హారిక.**



**మచిలీపట్నం మార్చి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఉద్యోగం నిర్వహిస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక బుధవారం కారుణ్య నియామక పత్రాలను అందించారు. రికార్డ్ అసిస్టెంట్, ల్యాబ్ అసిస్టెంట్, లైబ్రరీ అసిస్టెంట్ గా, జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి ఉత్తర్వులు అందించారు. వీరిలో ఆఫీస్ సబార్డినట్లు, జూనియర్ అసిస్టెంట్లుగా 19, టైపిస్టులుగా 19 మందికి నియామక పత్రాలు అందించారు. జిల్లా పరిషత్ చైర్మన్ జిల్లా పరిషత్ మందిరంలో 48 మందికి కారుణ్య నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక చేతులమీదుగా మొత్తం 48 మందికి పదోన్నతి పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కన్నమ నాయుడు, ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల వేతనాలు తక్షణమే పెంచాలి

**ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం డిమాండ్**



**ఇబ్రహీంపట్నం, మార్చి 11 (వార్తా ప్రభ ప్రతినిధి):** సుదీర్ఘ కాలంగా చాలీచాలని వేతనాలతో జీవిస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకుల వేతనాలు తక్షణమే పెంచాలని ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం డిమాండ్ చేసింది. నగరంలోని రెవెన్యూ భవనంలో ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం సమావేశం బుధవారం జరిగింది. సమావేశంలో వీఆర్ఏలకు రావాల్సిన రాయితీలు ప్రధానంగా గత ఎనిమిది సంవత్సరాలుగా జీతాలు పెంపు లేకపోవడం, వీఆర్వో లకు పదోన్నతులు కల్పించడం వంటి అనేక అంశాలపై చర్చించారు. సంఘాన్ని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు నూతనంగా వీఆర్ఏ సంఘానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వై.లక్ష్మణ, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బి.చంద్రమోహన్, రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీగా చిలపరపు మధుబాబు, రాష్ట్ర కోశాధికారిగా కత్తి మనోహర్ రాజన్ ను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. నూతన కార్యవర్గానికి ఏపీఆర్ఎస్ఏ జనరల్ సెక్రటరీ రామిశెట్టి వెంకట రాజేష్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బత్తిన రామకృష్ణ తదితరులు అభినందనలు తెలిపారు

## నేషనల్ సైన్స్ ఒలింపియాడ్ లెవల్-2లో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు.



. **పెనుగంచిప్రోలు, మార్చి11( వార్త ప్రభ )** నేషనల్ సైన్స్ ఒలింపియాడ్ ( ఐ ఇన్ టీ ఎస్ ఓ ) లెవల్--2 పరీక్షల్లో పెనుగంచిప్రోలు శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షలో మొత్తం 230 మంది విద్యార్థులు పాల్గొనగా, వారిలో 215 మంది విద్యార్థులు బహుమతులకు ఎంపిక కావడం విశేషం.ఈ పోటీలో విద్యార్థులు సాధించిన ఫలితాలు ఈ విధంగా ఉన్నాయి:మొదటి బహుమతి - 2 మంది, రెండవ బహుమతి - 2 మంది, మూడవ బహుమతి - 4 మంది, నాలుగవ బహుమతి - 5 మంది, ఐదవ బహుమతి - 5 మంది.బహుమతులుగా విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు మరియు ట్యాబ్‌లు .అంతేకాకుండా మరెన్నో గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకున్నారు,ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు , ఈ జీ ఎం మురళీకృష్ణ , ఆర్ ఐ వినోద్ కుమార్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని విజేత విద్యార్థులను అభినందించారు.ఏ పోటీలో పాల్గొన్నా శ్రీ చైతన్య విద్యార్థులు ఎప్పుడూ అగ్రస్థానంలో నిలుస్తూ తమ ప్రతిభను చాటుతూ అనేక బహుమతులు సాధించడం పాఠశాలకు గర్వకారణం అని పాఠశాల యాజమాన్యం పేర్కొన్నారు.

## ఆస్తి కోసం కన్నతల్లిని ఇబ్బంది పెడుతున్న కొడుకు

**బాధితురాలికి అండగా నిలిచిన దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, మండలం నరసింహసాగర్ కు చెందిన దంసలపూడి పద్మ అనే మహిళను తన కొడుకు నాగరాజు ఆస్తి కోసం కొడుతూ తిడుతూ ప్రతిరోజు ఇబ్బంది పెడుతున్నాడు. ఇబ్బందులు తట్టుకోలేక ఆ మహిళ దిశ ప్రొటెక్షన్ టౌన్ అధ్యక్షురాలు అరుణ ను ఆశ్రయించింది. దిశ ప్రొటెక్షన్ ఫౌండేషన్ చైర్మన్ బీవీ రాజు, ఉపాధ్యక్షులు కళ్యాణి, జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి, జిల్లా జనరల్ సెక్రెటరీ పిట్టల కమలమ్మ సూచనతో టౌన్ అధ్యక్షురాలు బొల్లం అరుణ ఆధ్వర్యంలో బాధిత మహిళ దంసలపూడి పద్మతో మాట్లాడిన సభ్యులు ఆమె సమస్యను తెలుసుకుని సుజాతనగర్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఎస్సై రమాదేవి ని కలిసి పద్మ న్యాయం జరిగేలా చూడాలని మాట్లాడి బాధితురాలు కొడుకుపై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రంపూర్ మండల ప్రెసిడెంట్ దేవరపల్లి రజిని, జగన్నాధపురం మండల ప్రెసిడెంట్ గడ్డం జ్యోతి, టౌన్ వైస్ ప్రెసిడెంట్ మందకృష్ణ వేణి, దిశా సభ్యురాలు బిందు పాల్గొన్నారు.

# రాయనపాడు రైల్వేస్టేషన్ కు మహర్దశ

## అమృత్ పథకంలో భాగంగా సరికొత్త హంగులు








**విజయవాడ రూరల్ పరిధిలోని రాయనపాడు రైల్వేస్టేషన్ కు మహర్దశ పట్టుకుంది.అమరావతికి రాజధానికి సమీపంలో ఉన్న రాయనపాడు రైల్వేస్టేషన్ అత్యాధునిక వసతి సదుపాయాలతో నూతన నూతన హంగులు అద్దుకుంది.దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న అమృత్ భారత్ స్టేషన్లల్లో భాగంగా ఇది పునర్నిర్మితమయ్యింది. ప్రపంచస్థాయి ప్రమాణాలతో, ఎయిర్ పోర్టులు వంటి వాటిల్లో ఉండే మాదిరి వసతి సదుపాయాలు రాయనపాడు రైల్వేస్టేషన్‌లో ఏర్పాటయ్యాయి. విదేశాల్లోని ఫ్రాన్స్, జపాన్, మలేషియా వంటి దేశాల్లో ఈ తరహా అభివృద్ధి ఉండగా, రాయనపాడు రైల్వే స్టేషన్ (అమృత్) లో జరుగుతున్న పునర్నిర్మాణ పనులు కూడా అదే స్థాయిలో సర్వాంగ సుందరంగా రూపుదిద్దు కుంది.త్వరలోనే ఈ రైల్వే స్టేషన్ మరింత ఎక్కువ మంది ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది.ప్రయాణికులకు ఆధునిక, మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ప్రధాన లక్ష్యం.అమృత్ భారత్ పథకంలో భాగంగా ఎంపిక చేసిన స్టేషన్లను అభివృద్ధి చేస్తున్న విషయం తెలిసిందే.**

**విజయవాడ రూరల్,మార్చి 11 (వార్తాప్రభ) :** ప్రత్యేక రైళ్లు- ఏపీలో హాల్ట్ స్టేషన్లు ఇందులో భాగంగా రాయనపాడు స్టేషన్ లో ప్లాట్ ఫామ్‌ల నిర్మాణం, వెయిటింగ్ హాళ్లు, టికెట్లు కౌంటర్లు, ప్లాట్‌ఫామ్ లపై షెడ్లు నిర్మాణం పూర్తయ్యాయి. రైల్వే స్టేషన్ ఆధునీకరించిన వసతులతో సరికొత్తగా అందుబాటులోకి రానుంది.కొత్త ముఖద్వారం, విశాలమైన సర్క్యులేటింగ్ ఏరియా, సౌకర్యవం తమైన వెయిటింగ్ హాల్, లిఫ్టులు, ఆధునిక టాయిలెట్లు, మెరుగుపరచిన ప్లాట్‌ఫారమ్ ఉపరితలం వంటి సౌకర్యాలు ఇందులో ఉన్నాయి. త్వరలోనే ఈ స్టేషన్ కేంద్ర రైల్వే శాఖ ద్వారా ప్రారంభం కానుంది.అప్పటి నుంచి మరిన్ని రైళ్లు ఆగేందుకు అవకాశం ఉంటుంది. ఫలితంగా విజయవాడ రైల్వేస్టేషన్‌పై పై ఒత్తిడి తగ్గే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం విజయవాడలో నిత్యం వందకు పైగా రైళ్లు ఆగుతుంటాయి. ప్రయాణికుల తాకిడి అధికం. దీనికి ప్రత్యామ్నాయంగా రాయనపాడు స్టేషన్ ను అభివఅద్ధి చేయడం వల్ల మరికొన్ని రైళ్లకు ఇక్కడ హాల్ట్ సౌకర్యం కల్పించడానికి వీలవుతుంది.

**శరవేగంగా పనులు:** మారనున్న రూపురేఖలు కేంద్రం చొరవతో ఏపీలో రైల్వేస్టేషన్ల రూపురేఖలు మారిపోతున్నా యి.అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లోని 53 రైల్వేస్టేషన్లను కేంద్రం అభివృద్ధి చేస్తోంది.ఈ క్రమంలోనే విజయవాడ డివిజన్‌లోని 21 స్టేషన్లను అమృత్‌పథకంలో భాగంగా అభివృద్ధి చేయనున్నారు. ఇందులో భాగంగానే రాయనపాడు రైల్వేస్టేషన్‌లోనూ అభివృద్ధి పనులు పూర్తయ్యాయి.రూ.19.90 కోట్ల వ్యయంతో రాయనపాడు రైల్వేస్టేషన్‌లో చేపట్టిన పనులు పూర్తయ్యాయి.ఇప్పటికే రైల్వేస్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి.ప్రతి ప్లాట్‌ఫారలోనూ డిస్‌ప్లేబోర్డులు ఏర్పాటు చేశారు.టిక్కెట్ల కౌంటర్ల ను కూడా అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించారు.విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రత్యేకంగా టిక్కెట్ కౌంటర్లు ఉన్నాయి. అత్యాధునిక హంగులు రాయనపాడు రైల్వేస్టేషన్ నేషనల్ సెక్యూరిటీ గార్డ్ -5 కేటగిరీ కింద ఉంది.ఈ స్టేషన్‌లో మొత్తం మూడు ప్లాట్ ఫామ్‌లు ఉన్నాయి.విజయవాడ జంక్షన్‌కు కేవలం 9 కిలోమీటర్ల దూరంలో రాయనపాడు రైల్వేస్టేషన్ ఉంది.ఈ నేపథ్యంలో విజయవాడ రైల్వే జంక్షన్ రద్దీని తగ్గించేందుకుగాను అత్యాధునిక హంగులతో సరికొత్తగా రైల్వేస్టేషన్ ను అభివఅద్ధి చేస్తున్నారు.రాయనపాడు రైల్వేస్టేషన్‌లో నిత్యం 20 రైళ్ల వరకూ ఆగుతూ ఉంటాయి.అలాగే నాగ్‌పూర్, సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం, భువనేశ్వర్, కలకత్తా వెళ్లే రైళ్లు ఈ స్టేషన్ మీదుగా రాకపోకలు సాగిస్తుంటాయి.ఈ నేపథ్యంలో విజయవాడకు ముఖ్యమైన బైపాస్ స్టేషన్‌గా రాయనపాడు రైల్వేస్టేషన్ ఉంది.ఈ నేపథ్యంలో విజయవాడ స్టేషన్ మీద ఒత్తిడి తగ్గించేందుకు దీనిని అభివఅద్ధి చేశారు. ప్లాట్ ఫామ్ సర్ఫేసింగ్, షెల్టర్లు, వెయిటింగ్ హాల్, అధునాతన టాయిలెట్లు, లిఫ్టులు, ప్రహరీగోడ వంటి నిర్మాణాలు పూర్తి చేశారు. టిక్కెట్టు కౌంటర్లు, డిస్‌ప్లేబోర్డులు, పార్కింగ్ వ్యవస్థ వంటివి అన్ని వసతులు సమకూరాయి. విజయవాడకు తగ్గనున్న రద్దీవిజయవాడ జంక్షన్‌లో రద్దీ తగ్గించేందుకు వీలుగా నగరానికి సమీపంలోని రాయనపాడు, గన్నవరం రైల్వే స్టేషన్లు ఇప్పటికే ఆధునీకరణకు నోచుకున్నాయి. ఇప్పటికే గుణదల రైల్వేస్టేషన్ పరిధిలో కూడా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.రాయనపాడు, గన్నవరం స్టేషన్లలో పనులు పూర్తయితే విజయవాడ రైల్వేస్టేషన్‌కు రద్దీ తగ్గుతుంది. గన్నవరం-రాయనపాడు స్టేషన్లలో మంచి వసతి సదుపాయాలు కూడా సమకూరనుండటంతో పాటుగా రవాణా సదుపాయాలు, ప్రజా రవాణా వసతులు కూడా అందుబాటులోకి వస్తే విజయవాడ స్టేషన్‌పై ఒత్తిడి తగ్గుతుంది. ప్రయాణీకుల కోసం అన్ని రైళ్లను రాయనపాడు తోపాటుగా గన్నవరంలో కూడా ఆపేందుకు రైల్వే అధికారులు ఇప్పటికే కసరత్తు చేస్తున్నారు. ఆధునీకరణతోపాటుగా ప్రయాణీకుల సౌలభ్యం, రాజధానికి అతిసమీపంలో ఉండటంతో రాబోయే రోజుల్లో రాయనపాడు రైల్లేస్టేషన్‌కు ఎంతో ప్రాముఖ్యత ఏర్పడుతుంది. దీనికి తోడు హైదరాబాద్- విజయవాడ నేషనల్ హైవేకి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో ఈ స్టేషన్ ఉండటం కూడా కలిసిరానుంది.అభివృద్ధి పను ల్లో భాగంగా ప్లాట్‌ఫాంల నిర్మాణం, వెయిటింగ్ హాల్, టికెట్ కౌంటర్, స్టేషన్ మాస్టర్ గది, మరుగుదొడ్లు, వర్షాలు, ఎండలకు తగ్టుకునేలా సరైన రూఫింగ్ వంటివి కూడా ఏర్పాటుచేశారు. ప్రయాణికులు కూర్చునేందుకు బల్లలు, ఫ్లోరింగ్, గ్రీనరీ ఏర్పాటు చేశారు. సోలార్‌సిస్టమ్ కూడా ఏర్పాటుచేశారు.మొత్తం స్టేషన్ రూపురేఖలే మారిపోయాయి.ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు రైల్వే స్టేషన్లలో రాకపోకలు మరింత సులవయ్యేలా ప్రయాణికులకు కొత్త అనుభూతి ని పంచేలా సౌకర్యాలను మెరుగుపర్చారు. విశాలమైన ప్లాట్‌ఫాంలు, 12 మీటర్ల వెడల్పుతో ఫుట్ ఓవర్ వంతెనలు, ఎస్కలేటర్లు, లిఫ్టులు, ఫర్నిచర్ వంటి సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. విజయవాడ రైల్వే అదనపు డివిజనల్ మేనేజర్ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) పి.ఇ.ఎడ్విన్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ బి.ప్రశాంతకుమార్, డివిజనల్ ఇంజనీర్ మయాంక్ ఉపాధ్యాయ, డివిజనల్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ నుశ్రత్ ఎం.మండ్రుప్కర్‌లు మంగళవారంనాడు రాయనపాడు రైల్వే స్టేషన్‌ను సందర్శించారు.

## బైపాస్‌రోడ్డులో రూ.1.46 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే వెనిగండ్ల



**గుడివాడ,మార్చి 11 (వార్తాప్రభ) :** నాణ్యత, మన్నికకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం స్థానిక బైపాస్ రోడ్డుకు ఇరువైపులా రూ.1.46 కోట్ల నిధులతో జరుగుతున్న సిసి డ్రైన్ నిర్మాణ పనులను, నాగవరప్పాడు వంతెనపై జరుగుతున్న బ్యూటిఫికేషన్ అభివృద్ధి పనులను మున్సిపల్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి వివరాలను కమిషనర్ మనోహర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ అలసత్వానికి తావు లేకుండా గుడివాడ పట్టణ వ్యాప్తంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత, మన్నికకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోకవరపు సునీల్, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, కంచర్ల సుధాకర్, పొట్లూరి కృష్ణారావు, కడియాల గణేష్ , మరీదు రోహిణి, వేసపోగు సుందరయ్య, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహకులు అరెస్టు

– రూరల్ సిఐ సోమేశ్వరరావు



**గుడివాడ,మార్చి 11 (వార్తాప్రభ) :** గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.1లక్ష 5వేలు, 8 మొబైల్ ఫోన్లు, ఇతర సామగ్రిని అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ సిఐ సోమేశ్వరరావు తెలిపారు. బుధవారం స్థానిక తాలుకా పోలీసు స్టేషన్‌లో రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు ఎస్ఐలు చంటిబాబు, సుబ్రహ్మణం, సత్యనారాయణలతో కలసి సిఐ సోమేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల గుడివాడ మండలం మల్లాయపాలెం పంచాయతీ పరిధిలోని టిడ్కో కాలనీ ఒక ఇంటిలో కొందరు వ్యక్తులు ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు రహస్య సమాచారం అందడంతో ఎస్ఐ ఎన్.చంటిబాబు సిబ్బంది నిర్వహించారు. దాడి సమయంలో అక్కడ బెట్టింగ్ నిర్వహిస్తూ ఉన్న 5 గురు వ్యక్తులను పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.1,05,000/-నగదు, 8 మొబైల్ ఫోన్లు, బెట్టింగ్ లావాదేవీలకు సంబంధించిన వాట్సాప్ /ఫోన్‌పే స్క్రీన్ షాట్లు స్వాధీనం చేసుకునట్లు తెలిపారు. ముదాయిలు కలిపిండి శివ, నూకారపు భానుప్రసాద్, మండాది కనకమహేష్, బోయిన కృష్ణఅజయ్‌బాబు, మామిడి కిరణ్‌లను అదుపులోకి తీసుకున్నట్లు లభించిన సాక్ష్యాధారాలు ద్వారా మొత్తం 17 మంది ముద్దాయిలను గుర్తించటం జరిగింది 12 మంది ముద్దాయిలను త్వరలోనే అరెస్ట్ చేయటం జరుగుతుందన్నారు. ఈ కేసు దర్యాప్తులో సమర్థవంతంగా పని చేసిన సిబ్బందిని, రివార్డ్‌తో అభినందించారు.

## పుట్టినరోజును దివ్యాంగులతో జరుపుకోవడం ఎంతో సంతోషం - ఆర్‌కె



**గుడివాడ,మార్చి 11 (వార్తాప్రభ) :** పుట్టినరోజు పురస్కరించుకుని దాసరి హనుమ దివ్యాంగుల పిల్లల ఆశ్రమంలో భోజనాలు అందించడం సంతోషమాని బిజెపి పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ (ఆర్‌కె) అన్నారు. బుధవారం స్థానిక చౌదరిపేటలోని శిరీష ఫౌండేషన్ దివ్యాంగుల ఆశ్రమంలో ఉన్న పిల్లలకు దాసరి కుటుంబ సభ్యులు భోజనాలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాచర్ల రామకృష్ణ (ఆర్‌కె) మాట్లాడుతూ అన్నదానం పరబ్రహ్మ స్వరూపం అనే నినాదంతో ఆకలితో ఉన్న అన్నార్తులకు ఆహారము అందజేసిన దాసరి హనుమ కుటుంబ సభ్యులను ఆ భగవంతుడు ఆశీస్సులు అందజేయలన్నారు, ఈ కార్యక్రమంలో దాసరి కుటుంబ సభ్యులు, లంకా రాంబాబు, కుంభం అయ్యప్ప, గాదె చరణ్, ఆర్కే వారియర్స్, పాల్గొన్నారు.

## కావూరి మృతికి బుద్ధప్రసాద్ సంతాపం

**అవనిగడ్డ,మార్చి 11 (వార్తాప్రభ) :** మాజీ కేంద్ర మంత్రి కావూరి సాంబశివరావు మరణం పట్ల అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తన రాజకీయ ఉన్నతికి తోడ్పడిన వారిలో ప్రధములు కావూరి సాంబశివరావు అని తెలిపారు. తాను జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి అధిష్టించడంలో వారి పాత్ర ప్రాముఖ్యమైనదన్నారు. తన తండ్రి మండలి వెంకట కృష్ణారావుకు ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, వారి మెడ్విన్ ఆసుపత్రిలో చికిత్స చేయించారని, అక్కడే కృష్ణారావు తుదిశ్వాస విడిచారని బుద్ధప్రసాద్ గుర్తు చేసుకున్నారు. అవనిగడ్డలో ఏ కార్యక్రమం జరిగినా సాంబశివరావు వచ్చేవారని, అనారోగ్యంతో ఉన్నప్పటికీ, తన కుమారుడు వెంకట్రామ్ వివాహానికి వచ్చారని తెలిపారు. తన పట్ల కావూరి చూపిన ప్రేమాభిమానాలు మరువలేనివన్నారు. కావూరి మృతితో తాను ఒక హితైషిని కోల్పోయినట్లు తెలిపారు. వారికి ఆత్మ శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ సి శ్రీనివాస్ బాబాను మర్యాద పూర్వకంగా కలిసిన ఐపీఎస్ అధికారి, విజయవాడ (రూరల్ జిల్లా) డిసిపి బి లక్ష్మీనారాయణ
**-విజయవాడ,మార్చి 11 (వార్తాప్రభ) :**

## హెచ్ పి వి వాక్సినేషన్ ను సమర్థవంతంగా నిర్వహించాలి...



**గుడ్లవల్లేరు,మార్చి 11 (వార్తాప్రభ) :** మండలంలో హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో ఎండి ఇమ్రాన్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని కౌతవరం పీహెచ్ సీని సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సాగునీటి బీసీ చైర్మన్ మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## భలే మంచి చౌక బేరము



**విస్సన్నపేట,మార్చి 11 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో నాలుగు కేజీల టమాటాలు 50 రూపాయలకు ఆటోలపై మైకు ప్రచారంతో అమ్మకాలు జరపటంతో వినియోగదారులు కొనుగోలుకు పోటెత్తుతున్నారు . మార్కెట్ లో డిమాండ్ సప్లై సూత్రం ప్రకారం సప్లై అధికంగా ఉన్నప్పుడు ఆ వస్తువుకు డిమాండ్ ఉండదని కొనుగోలు శక్తిని నశిస్తుందని ఒక వస్తువు కొరత ఉన్న సమయంలో డిమాండ్ పెరుగుతోందని ఆ సమయంలో ధర కూడా పెరుగుతుందని ఏ వస్తువు ధర ఎప్పుడూ కూడా మార్కెట్ లో నిలకడగా ఉండదని కూరగాయల షాపుల యజమానులు తెలియజేస్తున్నారు.

## ఔషధ మొక్కల సాగుతో అత్యధిక ఆదాయం..

● తీరగ్రామాల్లో వట్టి వేర్ల సాగు అవకాశాలు పరిశీలిస్తాం. ● వ్యవసాయ సదస్సులో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.




**మోపిదేవి: అవనిగడ్డ,మార్చి 11 (వార్తాప్రభ) :** ఔషధ మొక్కల సాగుతో అత్యధిక ఆదాయం పొందవచ్చని, దివిసీమలోని తీరగ్రామాల్లో వట్టి వేర్ల సాగు అవకాశాలు పరిశీలిస్తామని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. బుధవారం మోపిదేవి మండల పరిధిలోని అయోధ్యలో సేంద్రియ రైతు, అయోధ్య ఫామ్స్ నిర్వాహకులు కోనేరు కరుణాకర్ ఆధ్వర్యంలో వ్యవసాయదారుల సదస్సు నిర్వహించారు. వట్టి వేరు, అలొవిరా, అరటి, గోబర్ గ్యాస్, మునగ ఆకుతో పొడి, బొగ్గు, నలభై రకాల వ్యవసాయ ఉత్పత్తులపై నిపుణులతో చర్చ నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ సేంద్రియ సాగు విధానాలతో అద్భుతమైన ఫలితాలు లభిస్తాయన్నారు. కోయంబత్తురులో ఎకో గ్రీన్ యూనిట్ ఫౌండేషన్ ద్వారా ఎస్.కే.బాబు నిర్వహిస్తున్న శిక్షణ కేంద్రం, తరకటూరులో విజయరామ్ నిర్వహిస్తున్న వ్యవసాయ క్షేత్రం సందర్శించి రైతులకు మేలు చేసే విధానాల అమలుకు కృషి చేస్తామన్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖల్లో ఉన్న అధికారులు, సిబ్బంది, రైతులు తరకటూరు సందర్శించి అక్కడ విధానాలు తెలుసుకోవాలని సూచించారు. తద్వారా రైతులకు మేలు చేయాలని కోరారు. వట్టి వేళ్ళు, అరటి, సీ-అలోవెరా ఉత్పత్తి చేస్తే ఎకో గ్రీన్ యూనిట్ ఫౌండేషన్ ద్వారా ఎస్.కే.బాబు రైతులకు అంతర్జాతీయ మార్కెట్ అవకాశాలు చూపేందుకు ముందుకు రావటం విశేషం అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు అనునిత్యం అండగా నిలుస్తుందని, ఇటీవల మోపిదేవి మండలంలో టమాటా రైతులు ఎదుర్కొన్న సమస్యను పరిష్కరించి, ఇప్పటికి 5400 మెట్రిక్ టన్నుల టమాటా విక్రయాలు సుగమం చేసినట్లు తెలిపారు. ఎకో గ్రీన్ యూనిట్ ఫౌండేషన్ - కోయంబత్తురు చైర్మన్ ఎస్.కే.బాబు మాట్లాడుతూ వట్టివేర్లు, అరటి, అలోవెరాతో అత్యధిక ఆదాయం లభిస్తుందన్నారు. వట్టి వేళ్ళ సాగుతో అత్యధిక ఆదాయ మార్గాలు ఉన్నాయని తెలిపారు. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా వక్క ఆకులతో భోజనం, టిఫిన్ బఫే ప్లేట్లు, గాలిపంకాలు తయారు చేయవచ్చని తెలిపారు. సీ-అలోవెరా ఉత్పత్తితో ప్రయోజనాలు వివరించారు. సీ-అలోవెరా జంతువుల చర్మానికి ప్రత్యామ్నాయంగా నిలిచి వేగన్ లెదర్ తయారీకి ఉపయోగపడుతుందన్నారు. తద్వారా లభించే ఆదాయ మార్గాలు వివరించారు. అరటి చెట్టు నారతో తయారు చేసే అనేక ఉత్పత్తుల వినియోగం పెరిగిన నేపథ్యంలో అరటి చెట్టు నారతో ఆదాయం పొందే మార్గాలు, ఉపాధి అవకాశాలు వివరించారు. సేంద్రియ వ్యవసాయ రైతు తరకటూరు విజయరామ్ మాట్లాడుతూ తాను అనుసరిస్తున్న సాగు విధానాలు వివరించారు. వట్టి వేరుతో ఆదాయ మార్గాలు వివరించారు. మానసిక ప్రశాంతతకు వినియోగించే ఆల్కలైన్ వాటర్ తయారీకి వట్టి వేళ్ళు వినియోగిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా విజయరామ్ తన వ్యవసాయ క్షేత్రంలో పండించిన ఉత్పత్తులు ఎమ్మెల్యేకు చూపించారు.

**బెల్లం తయారీ పరిశీలన:** ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అయోధ్యలోని కోనేరు కరుణాకర్ నిర్వహిస్తున్న సేంద్రియ బెల్లం తయారీ ప్లాంట్ సందర్శించి ఆయనను అభినందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, సర్పంచ్ అరజా సంధ్యారాణి, పీఏసీఎస్ చైర్మన్ అరజా రాధిక, జిల్లా ఉద్యాన శాఖ అధికారి జే.జ్యోతి, తహసీల్దార్ ముప్పిరిశెట్టి హరనాథ్, ఏడీఏ జే.ఎస్.జయప్రద, హెచ్‌ఓ నల్లగట్ల రమేష్, ఆరు మండలాల ఏఓలు కే.మురళీ కృష్ణ, హెప్సిబా రాణి, టీ.శుభ హారిక, డీ.అనూష, సంజీవ్ కుమార్, శ్రీధర్, ఏఈఓలు, వీఏఏలు, 3ఎఫ్ ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయం, మల్లవోలు
## టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. /2026 తేది : 11-03-2026

కృష్ణాజిల్లా, గూడూరు మండలం, మల్లవోలు గ్రామ పంచాయితీలో ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది:16-03-2026 వ తేదీ మంగళవారం ఉదయం గం॥ 11.00 నుండి 2.00 గం॥ వరకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 2.30 గం॥లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయము పని చేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | పారిశుధ్య నిర్వహణ సిబ్బంది స్వీపర్లు - నలుగురు (4) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- లేదా హామీ పత్రము |
| 2) | మంచినీటి సరఫరా నిర్వహణా పనులు - ముగ్గురు (3) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- లేదా హామీ పత్రము |
| 3) | వీధి దీపముల నిర్వహణా పనులు - ముగ్గురు (3) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- లేదా హామీ పత్రము |
| 4) | పారిశుధ్య ట్రాక్టరు డ్రైవరు - ఒకరు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- లేదా హామీ పత్రము |
| 5) | కంప్యూటర్ ఆపరేటర్ - ఒకరు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- లేదా హామీ పత్రము |

నోట్ :-
1. గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి వేతనములు చెల్లింపులు జరుపబడును.

**సం/- బొర్రా సాంబ శివయ్య**
**సర్పంచ్**
**మల్లవోలు గ్రామ పంచాయితీ**

**సం/- టి.వి.సుబ్రహ్మణ్యేశ్వరరావు**
**కార్యదర్శి**
**మల్లవోలు గ్రామ పంచాయితీ**

## గ్రామ పంచాయితీ కార్యాలయం, కోన
## టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. /2026 తేది : 11-03-2026

కృష్ణాజిల్లా, మచిలీపట్నం మండలం, కోన గ్రామ పంచాయితీలో ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది:16-03-2026 వ తేదీ మంగళవారం ఉదయం గం॥ 11.00 నుండి 2.00 గం॥ వరకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 2.30 గం॥లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయము పని చేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | పారిశుధ్య నిర్వహణ సిబ్బంది స్వీపర్లు - ఇద్దరు (2) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- లేదా హామీ పత్రము |
| 2) | మంచినీటి సరఫరా నిర్వహణా పనులు - ఒకరు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- లేదా హామీ పత్రము |
| 3) | వీధి దీపముల నిర్వహణా పనులు - ఒకరు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- లేదా హామీ పత్రము |

నోట్ :-
1. గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి వేతనములు చెల్లింపులు జరుపబడును.

**సం/- పెరుమళ్ళ నాగేశ్వరమ్మ**
**సర్పంచ్**
**కోన గ్రామ పంచాయితీ**

**సం/- రామవతు బాల**
**కార్యదర్శి**
**కోన గ్రామ పంచాయితీ**

## గ్రామ పంచాయితీ కార్యాలయం, కమలాపురం
### పెడన మండలము
## టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, పెడన మండలము, కమలాపురం గ్రామ పంచాయితీ ఈ క్రింది పనులు కాంట్రాక్టు లేబర్ పద్ధతిపై ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు చేయుటకు ఆశక్తి గల అభ్యర్థుల నుండి ది:23-03-2026 వ తేదీ ఉ.11:00గం॥ల వరకు గ్రామ పంచాయితీ కార్యాలయములో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును, స్వీకరించబడిన టెండర్లు అదే రోజు మ.12:30 గం॥లకు హాజరైన టెండరు దార్ల సమక్షములో తెరువబడును, టెండరు దాఖలు చేయువారు ముందుగా నిర్ణీత ధరావత్తు లేదా తగిన విలువతో హామీ పత్రము చెల్లించవలెను ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడువు.

| వ.నెం | పని వివరము | టెండరు హెద్యుల కాలము | చెల్లించవలసిన ధరావత్తు |
|---|---|---|---|
| 1) | వీధి లైట్లు ఏర్పాటు చేయుటకు ఎలక్ట్రీషియన్ - 1 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | పారిశుధ్య పనులు-1 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. పంచాయితీ నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను.
2. పంచాయితీ నిధుల నిల్వను బట్టి పేమెంట్ చేయబడును.

**సం/- గుడిసేవ శ్రీనివాసరావు**
**సర్పంచ్**
**కమలాపురం గ్రామ పంచాయితీ**

**సం/- చాపరాల రాజేష్**
**కార్యదర్శి**
**కమలాపురం గ్రామ పంచాయితీ**

# కావూరి సాంబశివరావు మృతి తీరని లోటు - కాపా శ్రీనివాసరావు






**నూజివీడు,మార్చి 11 (వార్తాప్రభ) :** మాజీ కేంద్ర మంత్రి, సీనియర్ రాజకీయ నాయకులు కావూరి సాంబశివరావు మరణం రాజకీయ రంగానికి, ఉమ్మడి కృష్ణా జిల్లాకు తీరని లోటని నూజివీడు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావూరి సాంబశివరావు తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఏలూరు పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసిన కాలంలో కావూరి సాంబశివరావు నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి విశేషమైన కృషి చేశారని కొనియాడారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ ఆయన హయాంలో జరిగిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన నేటికీ సామాన్య ప్రజలకు మేలు చేకూరుస్తూనే ఉన్నాయని, ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం తపించే గొప్ప నాయకుడిని కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కావూరి సాంబశివరావు ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కాపా శ్రీనివాసరావు ఆకాంక్షించారు.

# శాంతి, భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదు-సీఐ కె.కిషోర్ బాబు



**మైలవరం,మార్చి 11 (వార్తాప్రభ) :** శాంతి, భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. కిషోర్ బాబు హెచ్చరించారు. బుధ వారం కిషోర్ బాబు తొలిసారిగా తన కార్యాల యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు, ట్రాఫిక్ నియంత్రణకు, ఈవ్ టీజింగ్,పేకాట,కోడి పందాలు,మాదక ద్రావ్యాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్టు వెల్లడించారు.ముఖ్యంగా యువత మాదక ద్రావ్యాలకు బానిసలై అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిపై నిఘా పెట్టినట్లు తెలిపారు. ఆరాచక శక్తులకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసు శాఖకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.రోడ్డు ప్రమాదాల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నా రని, ప్రమాదాల నివారణకు వాహనదారులకు, ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

**హెల్మెట్ తప్పనిసరి:** రోడ్డు ప్రమాదంలో ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు చనిపోతున్నారని కొద్ది పాటి జాగ్రత్తలు పాటిస్తే సురక్షితంగా గమ్యానికి చేరుకుంటారని అన్నారు. ప్రమాదంలో ఒక వ్యక్తి చనిపోతే కుటుంబం రోడ్డున పడుతుందని, ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు ద్విచక్ర వాహదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. ప్రజల రక్షణకే పోలిసు శాఖ నిబంధనలు అమలు చేస్తుందని, ప్రజలందరు అర్థం చేసుకొని పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మైలవరంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటామని సీఐ కిషోర్ బాబు అన్నారు.

# యుద్ధం వద్దు శాంతి ముద్దు!

- ఏఐసిసిటియు జిల్లా కార్యదర్శి వేములపక్కయ్య!



**నూజివీడు,మార్చి 11 (వార్తాప్రభ) :** భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలని, ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం బలివే గ్రామంలో ఏఐసిసిటియు అనుబంధ పాఠశాల కార్మికుల మండల గౌరవ అధ్యక్షురాలు పిల్లి లక్ష్మి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఐసిసియు జిల్లా కార్యదర్శి వేముల బక్కయ్య మాట్లాడుతూ. గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని మిడ్డే మిల్ కార్మికులకు ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలని,కనీస వేతన చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ దేశంపై యుద్ధనీతిని పాటించకుండా హాస్పటల్,జనజీవన నివాసాలపై పాఠశాలలపై దాడి చేయటం యుద్ధనీతిని అతిక్రమించినట్టేనని ఆగ్రహం చేశారు. దారుణంగా పాఠశాలలో 165 మంది ప్రాణాలను బలి తీసుకున్న చరిత్ర అమెరికా ఇజ్రాయిల్ కే దక్కుతుందని ఎద్దేవా చేశారు..భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని భారత రాష్ట్రపతికి మెమోరాండం పంపించే కార్యక్రమం భాగంగా సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మోడీ చేసిన వాణిజ్య ఒప్పందం తక్షణం రద్దు చేయాని లేని యెడల రైతుల ఆగ్రహాన్ని చవి చూడవలసి వస్తుందని హెచ్చరించారు. వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ ను పదవినుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్ చేసిన ప్రకటన చూస్తే అమెరికాకు భారత్ పాలకులు తలవంచినట్లుగా ఉందన్నారు.స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని రైతాంగానికి రుణ విమోచన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎమ్ ఎల్ లిబరేషన్ పార్టీ కమిటీ సభ్యులు పల్లెపాము భవాని,పెల్లి లక్ష్మి పెల్లి శోభనాద్రి తోట సుశీల జోగి సత్యనారాయణ జోగి వెంకటేశ్వరమ్మ, చిట్టి పాటిపుల్లారావు, కొత్తపల్లి సోమేశ్వరరావు,కొత్తపల్లి ప్రసాద్ రాము కలపాల సోమయ్య, ఆడుమిల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మహిళా సదస్సులో పాల్గొన్న చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి..

- ఢిల్లీ లోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో సదస్సు.



**చల్లపల్లి/అవనిగడ్డ,మార్చి 11 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహిస్తున్న మహిళా జాతీయ సదస్సులో కృష్ణాజిల్లా తరపున చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచీ 13 మంది ప్రజాప్రతినిధులను, ఆరుగురు మహిళా అధికారులను సదస్సులో పాల్గొనేందుకు ఎంపికచేయగా, వారిలో కృష్ణకుమారి ఒకరు. ఢిల్లీలోని డా. అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో మహిళా ప్రజాప్రతినిధుల జాతీయ సదస్సు జరుగుతుంది. మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో పరిపాలనలో మహిళా ప్రజాప్రతినిధులు అనుభవాలను, పాలనా సామర్థ్యం, నాయకత్వం గురించి జాతీయ సదస్సులో చర్చించటం, ప్రజాప్రతినిధులు, ప్రముకులు, కేంద్రమంత్రుల ప్రసంగాలతో పాటు మినిట్ టు మినిట్ కార్యక్రమాలు జాతీయ సదస్సులో జరుగనున్నాయి.

# ఘనంగా జెసి పూర్వ అధ్యక్షుడు తాడిపర్తి పుట్టినరోజు వేడుకలు

**గుడివాడ,మార్చి 11 (వార్తాప్రభ) :** జేసీ పూర్వ అధ్యక్షుడు తాడిపర్తి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రెంట్ ప్రోగ్రెసివ్ ఫ్రంట్ కన్వీనర్ డిఆర్‌డి ప్రసాద్ ఆధ్వర్యంలో జెసి పూర్వపు అధ్యక్షులు తాడిపర్తి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించి డిఆర్‌బి మాట్లాడుతూ స్నేహానికి నిలువెత్తు ప్రతిరూపం తాడిపర్తి అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో యోగా మిత్ర శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు జీవి రమణ, జిల్లా ఆర్యవైశ్య మహిళ విభాగ్ పూర్వ అధ్యక్షురాలు తాడిపర్తి సునీత, ఎన్‌జివోస్ జిల్లా నాయకులు ఫరీద్ భాష, నవభారత్ ఖాది షోర్స్ అధినేత సయ్యద్ గఫర్, నాయకులు గాదె మోహన్‌బాబు, పల్లపు అనిల్, పురిటి రామారావు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణ దాసు కుటుంబానికి కాగిత పరామర్శ



**కృత్తివెన్ను,మార్చి 11 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గ్రామ మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బెల్లపుకొండ లలక్ష్మణ దాసు కు సతి వియోగం కలిగింది. ఆయన భార్య బెల్లపు కొండ జ్యోత్స్న కుమారి బుధవారం తెల్లవారు ఝామున మరణించడం తో సమాచారం అందుకున్న స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ బుధవారం సాయంత్రం సంఘముడి గ్రామంలోని లక్ష్మణ దాసునివాసానికి వచ్చి ఆయనను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. చనిపోయిన జ్యోత్స్నకుమారి నాగేశ్వర స్వామి దేవస్థానం ట్రస్టీ సభ్యురాలిగా, పంచాయతీ వార్డు మెంబర్ గా పని చేయడం జరిగింది. ఏఎంసీ చైర్మన్ తులసిరావు, ట్రస్టీ ఛైర్మన్ చేకూరి వెంకట్రావు , బీసీ చైర్మన్ నెక్కంటి భాస్కరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి యాదమ రెడ్డి కొండ పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరై లక్ష్మణ దాసు కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# త్రిసభ్య కమిటీ సూచనల మేరకు వంట ఏజెన్సీ ని తొలగిస్తున్నాం

- వంట ఏజెన్సీ లో లోపాలు ఉన్నాయని గుర్తించాం
- పాఠశాల ప్రధానోపాధ్యాయులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటాం
- దేవుని చెరువులో ఎంపీపీ పాఠశాల హెచ్ఎం, వంట ఏజెన్సీ మధ్య వివాదంపై ఎంక్వైరీ
- త్రిసభ్య కమిటీ సూచనలతో వంట ఏజెన్సీ మార్చాలని తక్షణమే తీర్మానం చేశాం
- జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ







**మైలవరం,మార్చి 11 (వార్తాప్రభ) :** త్రిసభ్య కమిటీ సూచనల మేరకు వంట ఏజెన్సీ ని తొలగిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ వెల్లడించారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణంలోని దేవుని చెరువులో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గత ఆరు నెలల నుంచి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంట ఏజెన్సీల మధ్య వివాదం తారాస్థాయికి చేరుకోవడంతో జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ బుధవారం ఉదయం పాఠశాలలను సందర్శించి ఎంక్వైరీ చేపట్టారు.తరగతి గదుల్లో విద్యార్థులతో సంభాషించి వారి నుంచి కొన్ని వివరాలు తెలుసు కున్నారు.పాఠశాల హెచ్ఎం జాన్,వంట ఏజెన్సీ నిర్వాహకురాలిమధ్య ఉన్న వివాదం గురించి ఆరా తీశారు.అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వంట ఏజెన్సీ నిర్వహణలో లోపాలు ఉన్నట్లు గుర్తించామన్నారు.అయితే ఇంటర్నల్ గా కొన్ని సంఘటనలు జరిగాయని అవి నా దృష్టికి రాలేదన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంట ఏజెన్సీ గురించి విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రాకపోవడంతో ప్రధానోపాధ్యాయులపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. త్రిసభ్య కమిటీ గా ఉన్న ఇంచార్జ్ ఎంపీడీవో మౌనిక , తహశీల్దార్ అబ్దుల్ దరియ, మండల విద్యాశాఖ అధికారి-2 ఎల్.బాలు పాఠశాలను సందర్శించి హెచ్ఎం, వంట ఏజెన్సీ ల మధ్య వివాదంపై ఇచ్చిన తీర్మానాన్ని ఆధారం గా చేసుకుని వంట ఏజెన్సీ ని మార్చాలని తక్షణమే తీర్మానం చేసినట్లు డీఈవో చంద్రకళ స్పష్టం చేశారు.

**డీఈవో లోతైన విచారణ చేపట్టకుండా వంట ఏజెన్సీ ని మార్చాలి అనుకోవడం సరికాదు - సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ సుధాకర్**

పాఠశాల హెచ్ఎం వంట ఏజెన్సీల మధ్య జరుగుతున్న వివాదంపై లోతైన విచారణ జరపకుండానే డిఇఓ వంట వంట ఏజెన్సీని తొలగిస్తున్నామని చెప్పడం సరికాదని అన్నారు. పాఠశాలలో రాజకీయాన్ని తీసుకువచ్చి గందరగోళానికి కారణమైన పాఠశాల హెచ్ఎంపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.వంట ఏజెన్సీ ని మార్చాలని తీర్మానం చేశామని వెల్లడించిన డిఇఓ హెచ్ఎం పై కూడా శాఖా పరమైన చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేపడతామని సుధాకర్ తెలిపారు.

# విజయకీలాద్రి ఆలయంలో దేశంలోనే ఎత్తయిన ఉక్కు తలుపులు ఏర్పాటు

## తయారు చేసిన ఆక్సెస్ టఫ్ డోర్స్ సంస్థ



ఎత్తయిన ఉక్కు తలుపుల నుంచి ఆలయంలోకి ప్రవేశిస్తున్న స్వామీజీ



స్వామివారితో అబ్దుల్

**విజయవాడ,మార్చి 11 (వార్తాప్రభ) :** విజయవాడ సమీపంలోని విజయకీలాద్రిపై ఉన్న శ్రీ విష్ణువిమోచక హనుమాన్ ఆలయంలో దేశంలోనే ఎత్తయిన ఉక్కు తలుపులు ఏర్పాటు చేశారు. సుమారు 40 అడుగుల ఎత్తుతో రూపొందించిన ఈ భారీ తలుపులను హైదరాబాద్‌కు చెందిన 'ఆక్సెస్ టఫ్ డోర్స్' సంస్థ ఇంజినీరింగ్ చేసి తయారు చేసింది. దాదాపు 1.4 టన్నుల బలమైన నిర్మాణ ఉక్కుతో ఈ తలుపులను నిర్మించారు. రెండు వైపులా స్లైడ్ అయ్యే డబుల్ షట్టర్ వ్యవస్థతో పాటు రిమోట్ కంట్రోల్ ఆటోమేషన్ సాంకేతికతను ఇందులో అమర్చారు. దీని వల్ల భారీ పరిమాణంలో ఉన్నప్పటికీ తలుపులు సులభంగా, సురక్షితంగా తెరుచుకునేలా రూపొందించారు. కృష్ణా నది తీరాన ఉన్న విజయకీలాద్రిపై జరుగుతున్న పూజ్య శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలోని మహా ప్రాణ ప్రతిష్ఠా కార్యక్రమాలలో భాగంగా ఈ తలుపులను ఏర్పాటు చేయడం విశేషం. ఈ కార్యక్రమాలకు వేలాది మంది భక్తులు తరలివస్తున్నారు. ఈ తలుపులను హైదరాబాద్‌లో రూపకల్పన చేసి తయారు చేసి, అనంతరం విజయకీలాద్రికి తరలించి ఆలయంలో అమర్చారు. ఆధునిక ఇంజినీరింగ్ నైపుణ్యంతో పాటు సంప్రదాయ ఆలయ నిర్మాణ శైలిని సమన్వయం చేస్తూ ఈ తలుపులను రూపొందించారు. ఈ ప్రాజెక్టును ఆక్సెస్ టఫ్ డోర్స్ సంస్థ సీఈఓ శారీఖ్ అబ్దుల్ నాయకత్వంలో అమలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి గారు ఈ బాధ్యతను మాకు అప్పగించినప్పుడు, అది దేవుడికి సేవ చేసే అరుదైన అవకాశంగా భావించాం. ఇంత భారీ తలుపులను నిర్మించడం మా బృందానికి ఇంజినీరింగ్ పరంగా గొప్ప విజయంగా, ఆధ్యాత్మికంగా గౌరవంగా నిలిచింది" అని తెలిపారు. ఈ ప్రాజెక్టు విజయవంతంగా పూర్తికావడానికి సహకరించిన మై హోమ్ గ్రూప్ చైర్మన్ జూపల్లి రామేశ్వరరావు కి, ఆలయ నిర్వాహకులకు శారీఖ్ అబ్దుల్ కృతజ్ఞతలు తెలిపారు.

**ఆక్సెస్ టఫ్ డోర్స్ గురించి..** ఆక్సెస్ టఫ్ డోర్స్ హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఒక తయారీ సంస్థ. ఇది ఉక్కు తలుపులు, మెటల్ తలుపులు, కిటికీలు, పార్టిషన్లు, పోర్టబుల్ కేబిన్లు వంటి ఉత్పత్తులను నివాస, వాణిజ్య, పారిశ్రామిక అవసరాల కోసం తయారు చేస్తుంది. ఈ సంస్థ 2006లో స్థాపించబడింది. దేశవ్యాప్తంగా, విదేశాల్లోని వినియోగదారులకు సేవలు అందిస్తోంది. సెక్యూరిటీ స్టీల్ తలుపులు, ఫైర్ రేటెడ్ తలుపులు, అల్యూమినియం కిటికీలు, మెటల్ కిటికీలు వంటి ఉత్పత్తులను ఆధునిక సాంకేతికతతో తయారు చేస్తుంది. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక డిజైన్ పరిష్కారాలు, ప్రొఫెషనల్ ఇన్‌స్టాలేషన్ సేవలు అందించడం ఈ సంస్థ ప్రత్యేకత. టోల్ ఫ్రీ నంబర్: 07075734476, వెబ్‌సైట్లు: www.aacesstoughdoors.com, www.aacesstough-doors.in

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188